APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | ఆదివారం, 26 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 59 | పేజీలు 12 | వెల : 5/-

## చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

**హైదరాబాద్ సిటీసివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్:** అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

## కాంగ్రెస్ జిల్లా పీఠాలు సగానికి పైగా బడుగు వర్గాలకే..!

### పరిశీలకులు, ముఖ్య నేతలిచ్చే ర్యాంకింగ్‌తో తుది ఎంపిక!

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 25:** తెలంగాణలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు ప్రారంభించింది. మొత్తం 35 డీసీసీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సగానికి పైగా కేటా యించాలని నిర్ణయించినట్లు సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు అంశాన్ని కూడా దృష్టిలో పెట్టు కుని కొత్త అధ్యక్షుల ఎంపిక ఉంటుందని పార్టీ వర్గాలు తెలి పాయి. ప్రజాభిప్రా యం ఆధారంగా డీసీసీ అభ్యర్థులను ఎం పిక చేసేందుకు పరిశీలకులను నియమించిన నాయక త్వం.. వారిచ్చిన పేర్లపై రాష్ట్ర ముఖ్య నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ మొదలుపెట్టింది. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్ శని వారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు మార్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, తిరువళ్లూర్ ఎంపీ శశికాంత్ సెంథిల్ పాల్గొన్నారు. కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నాయకుల నుంచి విడివిడిగాను, ఉమ్మడిగాను అభిప్రాయాలు సేకరించారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

### జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి

**లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు**

**పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**




**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 25:** హైదరాబాద్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ. 4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.



## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి అధికారి రాథోడ్ బిక్కు

**మంచిర్యాల, నీలగిరి వార్త అక్టోబర్ 25:** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కి మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ మంచిర్యాల లోనీ తన నివాసంలో శనివారం రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబ డ్డాడు. ఒకవైపు అవినీతి ప్రభుత్వ అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టులు చేస్తూ జిల్లావా ్యప్తంగా హడలెత్తిస్తుంటే అవినీతి అధికారులు మాత్రం డోంట్ కేర్ అంటున్న చందంగా వ్యవహారాలు ఒకటొకటిగా బయటపడు తున్నాయి. వివరాల్లోకి వెళితల మంచి ర్యాల జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు నాయక్ కొమరం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లాకు ఇన్చార్జి గా విధులు నిర్వహిస్తున్నట్లు

-మిగతా 2లో

**అప్రమత్తమైన రవాణా శాఖ..**

## హైదరాబాద్‌లో ప్రైవేటు బస్సుల విస్తృత తనిఖీలు




హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో తెలంగాణ రవాణా శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు బస్సులను అధికారులు తనిఖీ చేస్తున్నారు. విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్టీఏ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్ పరిధి గగన్ పహాడ్ వద్ద సోదాలు చేశారు. ఏపీ నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు. నిబంధనలు పాటించని 5 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. జడ్చర్ల వద్ద ఈ వాహనం రోడ్డుప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు. ఎల్బీ నగర్‌లోని చింతలకుంట వద్ద ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న మరో 4 బస్సులపై కేసులు నమోదు చేశారు.

## రాష్ట్రానికి మొంథా ముప్పు!

**బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం**

**రేపటికి తుపానుగా రూపాంతరం**

**పలు జిల్లాలకు నేటి నుంచి భారీ వర్ష సూచన**

రాష్ట్రంపైకి 'మొంథా' తుపాను దూసుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా బలపడిందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) పేర్కొంది. శనివారం సాయంత్రానికి వాయుగుండం.. పోర్టుబ్లెయిర్ (అండమాన్ నికోబార్ దీవులు)కు 510 కిలోమీటర్లు, చెన్నైకి 890, విశాఖపట్నానికి 920, కాకినాడకు 920, గోపాల్‌పూర్ (ఒడిశా)కు 1000 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది క్రమంగా

-మిగతా 2లో

## కేసీఆర్, బీఆర్ఎస్ కోసమే అవమానాలు భరించా

**నా దారి చూసుకునేందుకే 'జనంబాట'**

**2019లో సొంత పార్టీ నాయకులే ఓడించారు: కల్వకుంట్ల కవిత**



›02

## బైకర్ మద్యం మత్తే.. ఉసురు తీసింది





- బస్సు ఢీకొట్టక ముందే డివైడర్‌ను ఢీకొని శివశంకర్ మృతి
- సీసీటీవీ ఫుటేజితో వెలుగులోకి
- రోడ్డుపై పడిన బైకు పైనుంచి వెళ్లిన వి.కావేరి బస్సు
- ఆ రాపిడితోనే నిప్పురవ్వలు.. బస్సు దగ్ధం
- విచారణలో బైకుపై ఉన్న రెండో వ్యక్తి వెల్లడి

కర్నూలు శివారు చెట్లమల్లాపురం వద్ద శుక్రవారం తెల్లవారుజామున వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు కాలిపోయి 19 మంది సజీవదహనమైన ఘటనకు ద్విచక్ర వాహనదారుడు శివశంకర్ మద్యం మత్తే ప్రధాన కారణమని వెలుగులోకి వచ్చింది. తాగిన మత్తులో ఉన్న శివశంకర్.. జాతీయరహదారిపై బైక్‌తో డివైడర్‌ను ఢీకొట్టి పడిపోయి మరణించాడు. నల్లరంగు పల్సర్ బైక్ అక్కడే పడిపోయింది. దాన్ని ఒక బస్సు ఢీకొట్టింది. తర్వాత వి.కావేరి బస్సు బైక్ మీదుగా వెళ్లడంతో.. అది బస్సు కింద ఇరుక్కుపోయింది. 200 మీటర్లు అలాగే ఈడ్చుకెళ్లడంతో రాపిడికి నిప్పురవ్వలు వచ్చి బస్సు మొత్తం కాలిపోయింది. తొలుత బైకును బస్సు ఢీకొట్టడం వల్లే శివశంకర్ మరణించాడని అందరూ

-మిగతా 2లో

## ఆధార్ కేంద్రాల ఆపరేటర్లలో హ్యాకింగ్ భయం

**అర్ధరాత్రి దాటాక బయోమెట్రిక్ లాగిన్ చేసినట్లు వరుస సందేశాలు**

**సాంకేతిక సమస్యా.. ఇంకేమైనా అని ఆందోళన**

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 25:** ఆధార్ కేంద్రాల ఆపరేటర్ల లాగిన్‌ను అర్ధరాత్రి దాటాక ఓపెన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ- మెయిల్ సందేశాలు వస్తున్నాయి. తమ వ్యక్తిగత బయోమెట్రిక్ వివరాలతో గుర్తుతెలియని వ్యక్తులు పదుల సార్లు లాగిన్ చేయడానికి ప్రయత్నిస్తూ విఫలమవుతున్నారని వారు వాపోతున్నారు. కొందరివి విజయవంతంగా లాగిన్ చేసినట్లు కూడా ఈ-మెయిల్స్ వస్తున్నాయని చెబుతున్నారు. దీంతో వారిని హ్యాకింగ్ భయం వెంటాడుతోంది. ఇలాంటి ఘటనలు నిజామాబాద్, హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, మెదక్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో చోటుచేసుకుంటున్నాయి. అర్ధరాత్రి 12 నుంచి తెల్లవారుజాము వరకు 20కి పైగా ఈ- మెయిల్ సందేశాలు వస్తున్నాయి. ఆధార్ కేంద్రాల నిర్వాహకులు లాగిన్ చేసినప్పుడు కొన్నిసార్లు సందేశాలు ఆలస్యంగా వస్తాయి. అవి కూడా ఒక్కసారే వస్తాయి. కానీ

-మిగతా 2లో

# ఆపరేషన్ కోల్ బెల్ట్ ఎప్పుడో...



**వాస్తవాలు చెబుతు గడ్డం లక్ష్మణ్ ను ప్రశ్నించిన వాసుదేవరావు..**

**ఆస్తులలో అపరకుబేరులుగా నిలిచిన మావోయిస్ట్ మద్దతుదారులు..**

**కేంద్ర నిఘా వర్గాలు జోక్యం ఇప్పుడు అనివార్యం..**

99శాతం ప్రజలు మమ్మల్ని జనజీవన స్రవంతిలోకి ఆహ్వానిస్తున్నారు, సలహాలు సూచనలు చేస్తున్నారు. హైదరాబాద్ బుద్ధి జీవులు ఆయుధాలు ముఖ్యమని అంటున్నారు. ఇప్పుడు తెలంగాణ వాళ్ళ కోసమే గిరిజనులు చనిపోవాలా? వీళ్ళు చేసేదంతా తెలంగాణ వాళ్ళ కోసమే. తెలంగాణకు మా శవాలు వస్తే ఎర్రజెండాలు పట్టుకొని ఊరేగింపులు చేద్దామని కదా మీ ఆలోచన? మమ్మల్ని హీరోలు చేస్తారు? మరి మిగిలిన వాళ్ళ పరిస్థితి ఏంటి? అవసరం ఉన్న రోజు చస్తాం ఇప్పుడు భవిష్యత్తు కనిపించడం లేదు, లక్ష్యం కనిపించడం లేదు, అవసరం ఉన్నప్పుడు ప్రాణత్యాగం చేస్తాం అన్ని దారులు మూసుకుపోయినప్పుడు ఏమి చేయగలం ? మీరు కూడా బహిరంగ చర్చ పెట్టండి అనవసరంగా పరిధి దాటి ఎంట్రీ అవుతున్నారు. ప్రజలతో పనిచేయాలని కోరుకుంటున్నాం మమ్మల్ని నమ్మండి ప్రజాక్షేత్రంలో ఉంటాం పరిస్థితులను బట్టి ముందుకు వెళ్తున్నాం. ద్రోహులు అంటే సరేలే అనుకున్నాం అంతకుమించి మాట్లాడుతున్న మాటలకు స్పందిస్తూ జవాబు చెప్పిన ఆశన్న మాటలు పౌరహక్కుల పై ప్రశ్నల అస్త్రంగా కనిపిస్తుంది. మావోయిస్టు మహోద్యమానికి అగర్భ శత్రువులు శత్రుత్వంతో కూడిన విమర్శకులు మాత్రమే అని స్పష్టంగా కనిపిస్తుంది.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:** మావోయిస్టు పార్టీ అగ్రనేతలు, కేంద్ర కమిటీ సభ్యులు మలోజుల వేణుగోపాల్ సహా 61 మంది 15వ తేదిన, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ అశన్న, రూపేష్ సహా 208 మంది 17వ తేదీన లొంగిపోవడంతో మావోయిస్ట్ పార్టీ వెన్నుముక విరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నల లొంగుబాటులపై మావోయిస్ట్ పార్టీ సిస్టమ్ తయారు చేసుకున్న బయట బృందాలు తెలంగాణ వారు తానా అంటే తందాన అనే వ్యక్తులు వెనక్కి తగ్గాలి అని అన్నారు. మీరు మాట్లాడాలి అంటూ పౌరహక్కుల సంఘం వారిని ఆశన్న అడుగుతున్న ప్రశ్నలు మెయిన్ స్ట్రీమ్ మీడియాలో శనివారం ప్రకంపనలు సృష్టించాయి. విప్లవ వీర కృత్యాలకు చిరునామాగా నిలిచిన ఆశన్న తెలుగులో మాట్లాడుతు హైదరాబాదులో ఉన్న వాళ్లకు తెలియదు, కావాలని తమ పై ద్రోహులు అంటూ ఆరోపణలు చేస్తున్నారని. మా ఆచరణ గురించి ఆలోచించండి, ఇప్పుడు ఈ చివరి దశలో మాకు జీవితం పై ఆశలు పెరుగుతాయా అంటూ పౌర హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలను ఉద్దేశించి ప్రశ్నించడం యావత్ తెలుగు ప్రజలను ఆలోచింపజేస్తుంది. ముఖ్యంగా గడ్డం లక్ష్మణ్ పేరు ప్రస్తావిస్తూ తొందర పడకండి అని వేదికలు ఉన్నాయి అని, అవకాశం ఉందని ఏది పడితే అది మాట్లాడితే మంచి పద్ధతి కాదు అంటూ పౌర హక్కుల సంఘాలకు విడియో సందేశం ద్వారా కౌంటర్ ఇచ్చారు. మాలో విప్లవతత్వం ఇంకా ఉంది అని మేము దిగజారి పోలేదు అని ఇప్పటివరకూ అన్నిట్లో భాగస్వామ్యం అయ్యామని స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో ఏమి చేద్దాం ఇప్పటికీ కూడా ఏమి చేయగలం ? బి.ఆర్ దాదా ఉండగా చేసిన ప్రక్రియలో ఇప్పుడు వాతావరణం ఏర్పడింది కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై ఏమైనా ఒత్తిడి తీసుకరగలమా?. ప్రజాస్వామ్య వాదులుగా ఉన్న మన బృందంనికి చేయాలని లేదు, వాళ్లకు నిజాయితీ లేదు, పార్టీ వైపు నుండి చేద్దాం ఆలోచించండి. మాపై నమ్మకం లేకపోతే మీరు చేయండి లేకపోతే కలిసి చేసిన పర్వాలేదు. నేను సిద్ధం ఎలాంటి తప్పు చేయలేదు మీరు ఎక్కడికి రమ్మన్నా వస్తా లేదా మీరు వచ్చినా పర్వాలేదు ఆ సదుపాయం కల్పిస్తా పార్టీ నష్టాలకు మేము కారణం అని అనడం తప్పు అని ఆశన్న అన్నారు. ప్రస్తుత లొంగుబాటులును వ్యతిరేకించేవారు బహిరంగంగా పత్రికలకుఎక్కారు లొంగుబాటుకు నాయకత్వం వహిస్తున్న వారిపై బురద జల్లడానికి ఆస్కారం అవకాశం వేదికలు దొరుకుతున్నంత

-మిగతా 2లో

# ఆపరేషన్ కోల్ బెల్ట్ ఎప్పుడో...

మొదటి పేజీ తరువాయి

స్థాయిలో నిశితమైన ఈ రాజకీయ సిద్ధాంత సంబంధమైన చీలికల గురించి మాట్లాడేందుకు అవకాశం వేదికలు పెద్దగా లేకపోవడం కనిపిస్తుంది. సుదీర్ఘమైన చరిత్ర కలిగిన పౌరహక్కుల సంఘం అంటే నేడు ప్రజలకు నమ్మకం లేకుండా పోయింది. గిరి గీసుకొని తమకు అనుకూలంగా మాట్లాడిన కొంతమంది కోసం మాత్రమే పని చేయడం తమ విధివిధానాలను ప్రశ్నించిన వ్యక్తుల పట్ల వివక్ష చూపడం, నిధులు వసూలు చేయడం వంటి అనేక ఆరోపణలు మూటగట్టుకుంది హక్కుల సంఘం. కొందరు తమ నేర చరిత్రను కప్పించుకోవడం కోసం, మరికొందరు సింగరేణిలో ఆధిపత్యం చేయడం కోసం హక్కుల ముసుగు తొడిగి కోల్ బెల్ట్ వ్యాప్తంగా మాజీ మావోయిస్టులకు, అర్బన్ మావోయిస్టులకు రక్షణ వస్త్రంగా మారారు. తెరాస నుంచి కాంగ్రెస్ వరకు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన అర్బన్ మావోయిస్టు వ్యవస్థ పట్ల చర్యలు తీసుకున్న సందర్భం లేదు. వీరికి తోడు కోల్ బెల్ట్ లో జర్నలిజం అడ్డుపెట్టుకుని కొందరు, యూనియన్ ల పేరుతో కొందరు, పోస్టింగ్ కోసం తలవంచుకొని పని చేసే పోలీసులు సహా ఇతర అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు నాటి నుంచి నేటి వరకు కొత్త బట్టలు ధరించిన చక్రవర్తి మాదిరిగా కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులను తమకు అనుకూలంగా మల్చుకోవడం నల్ల నేల బందిపోట్లుకు ఆనవాయితీగా మారింది. అధికార పార్టీ అండ మావోయిస్టు పార్టీ సికాస పరిచయంతో భూ మాఫియాను నడిపి కోట్లాది రూపాయలు మావోయిస్టు మద్దతుదారులు వెనుకవేసుకోవడం నగ్న సత్యం. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు నుండి ఆరు వేల మంది చంపబడ్డారు మరో పదివేల మందికి పైగా జైల్లో, నిర్బంధ శిబిరాల్లో బంధించబడ్డారు. 1947- 48 సమయంలో కాశ్మీర్ సమస్యపై భారత్ ప్రభుత్వం పాకిస్తాన్తో యుద్ధం చేయడానికి ఎంత డబ్బు ఖర్చు చేసిందో అంతకు ముంచిన డబ్బును వనరులను ఆనాడు హైదరాబాద్‌లో ఉప యోగించిందని కొన్ని అనధికారిక అంచనాలు ఉన్నాయి. అతిశయోక్తిగా నేడు దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేని నిధులను, ఏ ప్రభుత్వం తీసుకొని కఠినా చర్యలు నక్సలిజం నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం యాదృచ్ఛికం. తెలంగాణ రైతాంగ పోరాటం మొదలు నక్సలిజం పుట్టుక పరిమాణంలో కోల్ బెల్ట్ భాగస్వామ్యం ఉంది అనడంలో ఎంత నిజం ఉందో నక్సలిజం పతనంలో బెల్ట్ అర్బన్ మావోయిస్టుల ప్రభావం ఉంది అనడంలో సందేహం అక్కర్లేదు అనే మాటలు లేకపోలేదు. ఇప్పటికైనా ఇక్కడి వ్యవస్థల పై ఆధారపడకుండా కేంద్ర నిఘా సంస్థలు నేరుగా బెల్ట్ పై ప్రత్యేక ఫోకస్ చేస్తే దేశ అంతర్గత భద్రతకు పెను సవాల్ విసిరి ప్రణాళికలు చేసే రహస్య వ్యక్తుల సమాచారం లభిస్తుంది.



## బైకర్ మద్యం మత్తే.. సురు తీసింది

మొదటి పేజీ తరువాయి

భావించారు. బస్సు రెండో డ్రైవర్ మాత్రం.. రోడ్డుపై పడి ఉన్న బైకునే తాము ఢీకొట్టామని, ఆ సమయంలో వాహనంపై ఎవరూ లేరని పోలీసులకు చెప్పాడు. ఆ దిశగా దర్యాప్తు చేసిన పోలీసులకు శనివారం ఉదయం కీలక ఆధారాలు లభించాయి. కల్లూరు మండల పరిధిలోని కియా షోరూం ఎదురుగా ఉన్న హెచ్‌పీ బంకులో పెట్రోలు పోయించుకోడానికి శివశంకర్ శుక్రవారం తెల్లవారుజామున 2.24 గంటలకు వెళ్లాడు. ఆ సమయంలో బంకులో ఎవరూ లేకపోవడంతో సిబ్బందిని పిలవడానికి గట్టిగా అరిచాడు. అయినా ఎవరూ రాకపోవడంతో వాహనాన్ని పెట్రోలు పంపు దగ్గర ఉంచి.. నడుచుకుంటూ సిబ్బంది ఉన్న ప్రాంతానికి వెళ్లాడు. శివశంకర్ నడిచిన తీరు చూస్తే ఆ సమయంలో అతను మద్యం మత్తులో ఉన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. బంకులోని మరో పంపు దగ్గరికి బైక్ తీసుకురావాలని సిబ్బంది సూచించడంతో శివశంకర్ తన వాహనాన్ని తెచ్చేందుకు తూలుకుంటూ వెళ్లాడు. వాహనాన్ని స్టార్ట్ చేసి వేగంగా ముందుకు పోనివ్వడంతో అదుపుతప్పి అక్కడే కింద పడబోయాడు. మళ్లీ నియంత్రించుకుని బంకులో రూ.300 పెట్రోలు పోయించుకుని డోన్ వైపు బయలుదేరాడు.




**కీలకంగా మారిన రెండో వ్యక్తి..**

పెట్రోల్ బంకులోకి బైక్ వచ్చేటప్పుడు దానిపై శివశంకర్‌తో పాటు మరో యువకుడు కూడా ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజీల్లో కనపడింది. దీంతో ఆ యువకుడి గురించి పోలీసులు విచారణ చేయగా అతను తుగ్గలి మండలం రాంపల్లికి చెందిన ఎర్రిస్వామి ఎలియాస్ నాని అని తేలింది. పోలీసులు శనివారం అతన్ని విచారించగా.. పలు కీలక విషయాలు వెల్లడించాడు. ఎర్రిస్వామి హైదరాబాద్‌లో తాపీ పనులు చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం మిత్రుడి వివాహం ఉండటంతో కర్నూలుకు వచ్చాడు. శివశంకర్‌తో స్నేహం ఉండటంతో తనను రాంపల్లిలో దించాలని కోరాడు. డోన్‌లో దించుతానని శివశంకర్ చెప్పాడని, దీంతో శుక్రవారం తెల్లవారుజామున లక్ష్మీపురం నుంచి బయలుదేరామని పోలీసులకు వెల్లడించాడు.

**డివైడర్‌ను ఢీకొట్టి మృతి**

పెట్రోలు పోయించుకున్నాక శివశంకర్ మద్యం మత్తులోనే ఎర్రిస్వామిని ఎక్కించుకుని బయల్దేరాడు. పల్సర్ వాహనం హెడ్‌లైట్ పనిచేయకపోవడంతో బ్లింకర్ వేసుకుని ముందుకెళ్లాడు. ఇష్టారాజ్యంగా వాహనం నడిపి జాతీయరహదారిపై డివైడర్‌ను వేగంగా ఢీకొట్టాడని ఎర్రిస్వామి పోలీసులకు తెలిపాడు. శివశంకర్ తీవ్రగాయాలతో రోడ్డుపై పడిపోగా తాను పక్కకు లాగి చూస్తే అతను చనిపోయినట్లు నిర్ధారణ అయ్యిందని వివరించాడు. ఆ ప్రమాదంలో తానూ పడటంతో స్వల్ప గాయాలయ్యాయని చెప్పాడు. రోడ్డుకు అడ్డంగా పడున్న వాహనాన్ని పక్కకు లాగుదామని అనుకునేలోపే ఓ బస్సు దాన్ని ఢీకొట్టిందని, తర్వాత వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి దాన్ని ఈడ్చుకుంటూ వెళ్లిందని, దాంతో మంటలు చెలరేగాయని వివరించాడు. తాను భయంతో అక్కడి నుంచి తుగ్గలి మండలం రాంపల్లికి వెళ్లిపోయినట్లు పోలీసులకు చెప్పాడు. కేసు దర్యాప్తులో భాగంగా డీఎస్పీ వెంకటరామయ్య శనివారం మధ్యాహ్నం ఎర్రిస్వామిని ఘటనా స్థలానికి తీసుకెళ్లి విచారణ చేశారు.

**బైక్ నల్లరంగూ కారణమే..**

జాతీయరహదారిపై పడిన ద్విచక్రవాహనం నల్లరంగులో ఉండటంతో దూరం నుంచి తాను సరిగా గుర్తించలేకపోయినట్లు వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య పోలీసులకు చెబుతున్నాడు. ఆ సమయంలో వర్షం కూడా కురుస్తుండటంతో హఠాత్తుగా బ్రేక్ వేస్తే ప్రమాదం జరుగుతుందన్న ఉద్దేశంతో ద్విచక్రవాహనం పై నుంచి బస్సును పోనిచ్చినట్లు వెల్లడించాడు.

## ఆధార్ కేంద్రాల ఆపరేటర్లలో హ్యాకింగ్ భయం

మొదటి పేజీ తరువాయి

అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు పదే పదే వస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకు ఎకౌంట్లతో పాటు దాదాపుగా అన్నింటికీ ఆధార్‌ను లింక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆపరేటర్ల లాగిన్‌లకే సందేశాలు రావడంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఇది సాంకేతిక సమస్యా.. ఇంకేమైనా అని ఆందోళన చెందుతున్నారు. యూఐడీఏఐ అధికారులు చొరవ తీసుకుని దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ జిల్లా పీఠాలు సగానికి పైగా బడుగు వర్గాలకే..!



### పరిశీలకులు, ముఖ్య నేతలిచ్చే ర్యాంకింగ్‌తో తుది ఎంపిక!
### డీసీసీ అధ్యక్ష పదవులపై కేసీ వేణుగోపాల్ కసరత్తు
### సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ఇన్‌ఛార్జితో చర్చలు ఉమ్మడిగా, విడివిడిగా అందరి అభిప్రాయాల సేకరణ



**హైదరాబాద్,నీలగిరి వార్త** తెలంగాణలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు ప్రారంభించింది. మొత్తం 35 డీసీసీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సగానికి పైగా కేటా యించాలని నిర్ణయించినట్లు సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు అంశాన్ని కూడా దృష్టిలో పెట్టు కుని కొత్త అధ్యక్షుల ఎంపిక ఉంటుందని పార్టీ వర్గాలు తెలి పాయి. ప్రజాభిప్రా యం ఆధారంగా డీసీసీ అభ్యర్థులను ఎం పిక చేసేందుకు పరిశీలకులను నియమించిన నాయక త్వం.. వారిచ్చిన పేర్లపై రాష్ట్ర ముఖ్య నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ మొదలుపెట్టింది. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్ శని వారం దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు మార్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, తిరువళ్లూర్ ఎంపీ శశికాంత్ సెంథిల్ పాల్గొన్నారు. కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నాయకుల నుంచి విడివిడిగాను, ఉమ్మడిగాను అభిప్రాయాలు సేకరించారు. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల దాకా ఈ సమావేశాలు జరిగాయి.

**సామాజిక న్యాయానికే ప్రాధాన్యం**

ఒత్తిళ్లు, సిఫార్సులతో పనిలేకుండా డీసీసీ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని ఏఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. సామాజిక న్యాయానికే ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నేతలు కోరినట్లు తెలిసింది. ప్రతి డీసీసీకి ఏఐసీసీ పరిశీలకులు ఇచ్చిన ఆరేసి మంది అభ్యర్థులకు ఒకటి, రెండు, మూడు.. ఇలా ర్యాంకులివ్వాలని ఏఐసీసీ సూచించగా.. ముఖ్యనాయకులంతా ఈ మేరకు తమ ప్రాథమ్యాలను విడివిడిగా తెలిపారు. వీరితోపాటు ఏఐసీసీ పరిశీలకులిచ్చిన ర్యాంకింగ్ ప్రకారం.. అత్యధిక ప్రాధాన్యం దక్కిన అభ్యర్థులకు అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లనందున ఏఐసీసీ నేతలు ఆయన అభిప్రాయాలను ఫోన్ ద్వారా అడిగారు. రాతపూర్వకంగా కూడా అభిప్రాయాలను పంపాలని సూచించినట్లు సమాచారం.

**పార్టీ బలోపేతంపై చర్చించాం: భట్టి**

సమావేశానంతరం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడుతూ.. 'తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే విషయమై చర్చించేందుకు మమ్మల్ని ఇక్కడికి పిలిచారు. దీనిపై కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యాం. ఆయన దగ్గర ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి ఏం చేయాలన్న దానిపై మాతో చర్చించారు. అందుకు సంబంధించి మా అభిప్రాయాలు చెప్పాం' అని తెలిపారు. అంతకుముందు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 'పార్టీ అధిష్ఠానం ఈ నెలాఖరులోపు డీసీసీ అధ్యక్షుల తుది జాబితాను వెలువరించే అవకాశం ఉంది. ఎంపికలో సోషల్ ఇంజినీరింగ్ ఉంటుంది. అన్ని వర్గాలను కలుపుకొనిపోతూ ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగే వారికే అధిష్ఠానం ప్రాధాన్యమిస్తుంది. ఏఐసీసీ పరిశీలకులు ఒక్కో డీసీసీకి కనీసం ఆరుగురి పేర్లతో జాబితా తయారు చేసి అధిష్ఠా నానికి సమర్పించారు. ఆ జాబితాలో అన్ని సామాజికవ ర్గాలవారు ఉంటారు. వాటన్నింటినీ వడబోసిన తర్వాత రాష్ట్రా న్ని యూనిట్‌గా తీసుకుని, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అధిష్ఠానం తుది ఎంపిక చేస్తుంది. మహిళలు సహా అన్నివర్గా లకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది' అని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యనాయకులతో తాను సమావేశమై చర్చించిన ట్లు కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. సంబంధిత ఫోటోలను పోస్టు చేశారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి అధికారి రాథోడ్ బిక్కు



మొదటి పేజీ తరువాయి

సమాచారం. అయితే బెజ్జూర్ పిఎసిఎస్‌లో విధులు నిర్వహించిన మాజీ సీఈవో వెంకటేశ్వర్ గౌడ్ ను తిరిగి విధులలోకి తీసుకునేందుకు మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ కార్యాలయంలో కలిసినట్లు తెలుస్తోంది. అందుకు గాను బిక్కు నాయక్ 7 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు సమాచారం. తన చేతిలో అంత డబ్బులు లేవు తర్వాత ఇస్తానని ఎంతగా చెప్పినా వినకపోవడంతో చివరికి బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. వారి సలహా మేరకు ఏడు లక్షల రూపాయలు రెండు దఫాలుగా ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడవుతోంది. అందులో భాగంగా మొదటి దపాగ బాధితుడు రెండు లక్షల రూపాయలు మంచిర్యాల మున్సిపాలిటీ ఇక్బాల్ నగర్ లో అధికారి నివాసానికి వెళ్లి ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా బిక్కు నాయక్ ను పట్టుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలు అధికారులు వెల్లడించవలసి ఉంది.

## చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

### హైదరాబాద్ సిటీసివల్ కోర్టు ఉత్తర్వులు జారీ
### పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు

**హైదరాబాద్:** అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఏఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

## రాష్ట్రానికి మొంథా ముప్పు!

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం ఉదయానికి నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశముందని ఐఎండీ తెలిపింది. అనంతరం సోమవారం అర్ధరాత్రి తర్వాత లేదా మంగళవారం తెల్లవారుజామున తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అంచనా వేసింది. తర్వాత ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ మచిలీపట్నం, కళింగపట్నం మధ్యలో కాకినాడ సమీపంలో మంగళవారం(28న) సాయంత్రానికి తీరం దాటే అవకాశముందని చెప్పింది. తిరిగి బుధవారం ఉదయానికి తుపానుగా బలహీనపడుతుందని అంచనా వేసింది. రెడ్ అలర్ట్ జారీ 'మొంథా' ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమ, మంగళ, బుధవారాల్లో కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో 'రెడ్' అలర్ట్ జారీ చేసింది. సముద్రం అలజడిగా మారినందున బుధవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం సూచించింది. విశాఖపట్నం, మచిలీపట్నం, కృష్ణపట్నం, నిజాంపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులకు ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేసింది. తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# కేసీఆర్, బీఆర్ఎస్ కోసమే అవమానాలు భరించా



**నిజామాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 25: అక్టోబర్ 25::** 'భారత రాష్ట్ర సమితిలో ఎన్నో అవమానాలకు గురయ్యా. 2019 ఎన్నికల్లో సొంత పార్టీ నాయకుల వల్లే ఓడిపోయా. అయినా నాన్న కేసీఆర్ మీద గౌరవం, పార్టీపై ఉన్న అభిమానంతో ఓపికగా భరించా' అని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా తలపెట్టిన 'జనంబాట' కార్యక్రమానికి శనివారం నిజామాబాద్ జిల్లాలో ఆమె శ్రీకారం చుట్టారు. అంతకు ముందు హైదరాబాద్ గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఆయా సందర్భాల్లో కవిత మాట్లాడారు. 'నా 20 ఏళ్ల రాజకీయ జీవితాన్ని తెలంగాణ ఉద్యమం, భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ కోసమే వెచ్చించా. ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు. నేనేం తప్పు చేశానో గులాబీ శ్రేణులు గుండె మీద చెయ్యి వేసుకుని ఆలోచించాలి. ఇన్నిరోజులు కేసీఆర్ నీడలో ఉన్నా. ఇప్పుడు నా దారి నేను చూసుకునేందుకు జనంబాట పట్టా. ఈ కార్యక్రమంలో భాగంగా మేధావులు, విద్యార్థులు, అన్నివర్గాల ప్రముఖులను కలిసి ప్రజా సమస్యలపై వారితో మాట్లాడతా. గురుకుల పాఠశాలల విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతుండటం కలచివేస్తోంది. రేవంత్‌రెడ్డి సర్కారు పాఠశాలల సంక్షేమానికి ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు.

**అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఇవ్వాలి**

ఉద్యమకారుల కుటుంబాల కోసం అనుకున్నంత పోరాడలేకపోయా. అందరికీ న్యాయం జరిగే వరకూ కొట్లాడలేకపోయినందుకు బహిరంగ క్షమాపణలు చెబుతున్నా. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.కోటి చొప్పున ఇవ్వాలి' అని కవిత డిమాండ్ చేశారు. జనంబాట కార్యక్రమంలో భాగంగా నవీపేట మండలం యంచ గ్రామంలో గోదావరి పరీవాహక ముంపు బాధిత రైతులతో ఆమె మాట్లాడారు. వారి సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త

ఆదివారం
26.10.2025

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

# సెల్ ఫోన్ దొంగలపై డీసీపీ ఫైరింగ్!

## దొంగల్ని పట్టుకునేందుకు వెళ్లిన డీసీపీ చైతన్యపై కత్తితో దాడి!ఓ దొంగకు గాయాలు కావడంతో నాంపల్లి ఆస్పత్రికి తరలింపు

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

హైదరాబాద్ చాదర్ ఘాట్ విక్టోరియా గ్రౌండ్ లో కాల్పులు చోటు చేసుకున్నాయి. సెల్ ఫోన్ దొంగల్ని పట్టుకునేందుకు వెళ్లిన డీసీపీ చైతన్యపై వారు కత్తితో దాడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వారిపై చైతన్య కాల్పులు జరిపారు. ఓ దొంగకు గాయాలు కావడంతో నాంపల్లి ఆస్పత్రికి తరలించారు. సౌత్ ఈస్ట్ డీసీపీగా ఉన్నచైతన్య సెల్ ఫోన్ దొంగల గురించి సమాచారం రావడంతో విక్టోరియా గ్రౌండ్స్ వైపు వెళ్లారు. ఆయనతో పాటు సిబ్బంది కూడా వెళ్లారు. అక్కడ ఉన్న దొంగల్ని గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే దొంగలు తిరగబడ్డారు. కత్తులతో దాడికి ప్రయత్నించారు. ఆ సమయంలో డీసీపీ చైతన్య గన్ మెన్ కిందపడిపోయారు. చైతన్యపై కత్తితో దాడికి దొంగలు ప్రయత్నించారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో వెంటనే డీసీపీ చైతన్య తన గన్మెన్ వద్ద నుంచి తుపాకీ తీసుకుని దొంగలపై కాల్పులు జరిపారు. ఓ దొంగకు బుల్లెట్ గాయం అయింది.. మరో దొంగ తప్పించుకుని పారిపోయినట్లుగా గుర్తించారు. గాయపడిన దొంగను ఆస్దపత్రికి తరలించారు. ఘటనా ప్రదేశానికి .. కమిషనరక్ సజ్జనార్ వెంటనే వెళ్లారు. పోలీసు సిబ్బందిలో ఎవరికీ గాయాలు కాలేదని ఆయన తెలిపారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మారుతున్న రాజకీయ పరిణామాలు?

## సర్వేనివేదికల్ని బట్టి వ్యూహాల్ని మార్చుతున్న పార్టీల నేతలు కీలక పరిణామాలు చోటు చేసుకునే నేపథ్యంలో కలిసొచ్చేదెవరికో?

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

జూబ్లీహిల్స్ లో బై పోల్ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం. మూడు ప్రధాన పార్టీల నేతలు ప్రచారంలోకి దిగారు. సర్వే నివేదికల ఆధారంగా వ్యూహాలను మార్చుతున్నారు. బీఆర్ఎస్ ప్రచార బాధ్యతలను సీనియర్లకు అప్పగించారు. సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ లో గెలుపు వ్యక్తిగత ప్రతిష్ఠగా భావిస్తున్నారు. మంత్రులకు ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వ్యూహం మార్చింది. కాంగ్రెస్ – బీజేపీ లక్ష్యంగా కొత్త తరహా ప్రచారం చేస్తోంది. దీంతో, నియోజకవర్గంలో ప్రచారం వేళ రాజకీయం మరింత హోరా హోరీగా మారుతోంది. జూబ్లీహిల్స్ లో గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ గెలుపు కోసం నేరుగా సీఎం రేవంత్ పర్యవేక్షిస్తున్నారు. మంత్రులను డివిజన్ల వారీగా రంగంలోకి దించుతున్నారు. ప్రచారం చివరి రెండు రోజులే తానే రంగంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. బీఆర్ఎస్ సర్వే నివేదికలు తమకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీ ముఖ్య నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇదే సమయంలో కేటీఆర్ కొత్త నినాదంతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని అంటారంటూ చెప్పుకొచ్చారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి బిజెపి నేతలు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నాయకులు కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు రోజు షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీ లో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జె. శ్రీను బూత్, అధ్యక్షుడు, వినాయక రాజ్, పార్నంది నాగులు, జె రాము, లలిత, సుమలత, విజేందర్ సింగ్, ప్రభాకర్ మొదలగువారు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఎల్ఐజీ, ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్

- కోట్లాది రూపాయల ప్రజాధనం రైల్వే నిధుల దుర్వినియోగం
- అనాలోచితనిర్ణయం.అనూహ్యంగా నడుస్తున్న ఓట్ల రాజకీయం- ఏమీపట్టనట్లు చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు - నగర సాధనసమితి కన్వీనర్ కస్బా శంకర్ రావు సూచనలు బేఖాతర్










(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బహుళ ప్రయోజనాల కోసం ఇక్రిశాట్ (ఫెన్సింగ్) ఎన్ హెచ్ 165 సర్వీసు రోడ్డు ఆనుకొని ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న మెదక్ ఎంపీరఘునందన్ రావు స్పందించాలని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ముక్త ఖంఠంతో అభ్యర్థిస్తున్నారు. ప్రభుత్వ ధనం ఆదాచేయటంతోపాటు, రోడ్డు ప్రమాదాల్ని నివారించవచ్చని, ట్రాఫిక్ సమస్యల్ని తగ్గించవచ్చని సకాలంలో గమ్యస్థానాలకు చేరవచ్చని ఎంఎంఐటీ రైలును లింగంపల్లి నుంచి పటాన్ చెరువు వరకు పొడిగించాలని గ్రేటర్ హైదరాబాద్ సమస్యల సాధన సమితి కన్వీనర్ కస్బా శంకర్రావు ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో, స్వచ్ఛంద సేవా సంఘాలతో కలిసి ఎన్నో పోరాటాలు చేసి, దక్షిణ మధ్య రైల్వే అధికారులను ఒప్పించి, పటాన్ చెరువు వరకు ఎంఎంటీఎస్ రైలును పొడిగించేదానిలో శంకర్రావు పాత్ర కీలకం అన్న అభిప్రాయాన్ని పటాన్ చెరువు ప్రాంత ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. చలో రైల్ భవన్, లక్ష కరపత్రాలతో, ప్రజాభిప్రాయం కోసం సంతకాల సేకరణతో, రాస్తారోకోలతో ఎన్నో రూపాలలో నిరసనలు తెలియజేసి, రైల్వే అధికారులను ఒప్పించి, మెప్పించడంతో చివరగా లింగంపల్లి నుంచి పటాన్ చెరువు వరకు ఎంఎంటీఎస్ రైలు పటాన్ చెరువు వరకు పొడిగిస్తున్నట్లు రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. స్వచ్ఛంద సంస్థల, ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా దక్షిణ మధ్య రైల్వే అధికారుల నిర్ణయాన్ని అన్ని వర్గాల ప్రజలు స్వాగతించారు. అంతలోనే ఓట్ల రాజకీయం కోసం, లింగంపల్లి నుండి పటాన్ చెరువు వరకు వచ్చేఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ ను అనాలోచితంగా ఎల్ఐజీ లో ఏర్పాటు చేయడంతో ప్రాంత ప్రజలు నిరాశకు గురయ్యారు. పారిశ్రామిక ప్రాంతప్రజలకు,రైల్వే ప్రయాణికులకు ఎల్ఐజీ స్టేషన్ అనుకూలంగా లేకపోవడంతో కొద్ది రోజులుమాత్రమే ఎంఎంటీఎస్ రైలు నడిపి,మధ్యలోనే ఆపు చేయడం జరిగింది. రైల్వే శాఖ కు ఆదాయం రాకపోవడంతో, ఎంఎంటీఎస్ రైలును నిలిపి వేశారు. ఎల్ఐజీ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదని, రైల్వే శాఖకు ఆదాయం రాదని ఆ రోజే ఆధారాలతో వివరంగా గ్రేటర్ హైదరాబాద్ సమస్యల సాధన సమితి కన్వీనర్ కస్బా శంకర్రావు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదు రాజకీయ ప్రయో జనమే ధ్యేయంగా బీహెచ్ ఈఎల్ ఎల్ఐజీలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసి కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని స్తానిక ప్రజల వాపొతున్నారు రైళ్లు రాకపో వడంతోఎల్ఐజీ రైల్వే స్టేషన్ అసాంఘిక కార్యక్రమాలకు పందులకు, గంజాయి బాబులకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి, రైల్వే అధికారులకు వివరంగా తెలియపరచి ఎంఎంటి ఎస్ రైలు స్టేషను ఎల్ఐజి నుంచి పటాన్ చెరువు జాతీయ రహదారి 165 సర్వీస్ రోడ్డు, ఇక్రిశాట్ ( ఫెన్సింగ్ ) ప్రాంతంలో స్టేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని ప్రాంత ప్రజలు ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు అప్పట్లో పారిశ్రామిక ప్రాంతాలలో పేరు మోసిన జర్నలిస్టుగా ఎన్నో వ్యాసాలు రాసి, అధికారులను మేల్కొలిపిన,ఇప్పటి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రాంత ప్రజల సమస్యలపై సంపూర్తి అవగాహన ఉన్న వకీల్ సాబ్ ఈ విషయంలో సత్వరమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతాల ప్రజలు ఎంపీ రఘునందన్ రావు ను అభ్యర్థిస్తున్నారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ప్రాంతంలో ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట, నర్సాపూర్, ఆందోల్, దౌల్తాబాద్ పటాన్ చెరువు ముత్తంగి, రుద్రారం బీడీఎల్, ఓడిఎఫ్ పాశమైలారం తదితర ప్రాంతాల ప్రజలకు బహుళ ప్రయోజనం తో పాటు, డబ్బు ఆదా, రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు, సకాలంలో గమ్యస్థానాలకు చేరవచ్చు అనే నగ్న సత్యాన్ని గుర్తించి ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు వెంటనే రైల్వే స్టేషన్ మార్పు పై సమాలోచనలు చేసి, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, తిరిగి ఎంఎంటీ ఎస్ రైలును పున ప్రారంభానికి రైల్వే అధికారుల పై ఒత్తిడి పెంచి, ప్రాంత ప్రజల బహుళ ప్రయోజనం కోసం ఎల్ ఐ జి నుంచి పటాన్ చెరువు ఇక్రిశాట్ (ఫెన్సింగ్) జాతీయ రహదారి 165 సర్వీస్ రోడ్డు ఆనుకొని, ఎం ఎం టి ఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని 5 అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# కలెక్టరేట్?లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నీలగిరి వార్తబీ**

కామారెడ్డి కలెక్టరేట్?లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కలెక్టర్? ఆశిష్? సంగ్వాన్? శనివారం స్థలపరిశీలన చేశారు.కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్థలాన్ని పరిశీలించారు.అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్?అండ్?బీ ఈఈ మోహన్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం రూ.5.80 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు.



# దేశ భవిష్యత్తు విద్యార్థిని విద్యార్థులే..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలను శనివారం జిఎం ఎన్.రాధాకృష్ణ, సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ వెంకట చారి సందర్శించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి అలాగే పరీక్షలలో మంచి మార్కులు ఎలా సాధించాలో సూచనలు చేశారు. దేశ భవిష్యత్తు విద్యార్థిని విద్యార్థులే అని అన్నారు. సింగరేణి పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు దేశ స్థాయిలో గుర్తింపు పొందిన అన్ని రంగాల్లో ఉన్నారు అని అన్నారు. కోల్ బెల్ట్ నుండి దేశ విదేశాల్లో స్థిరపడే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎం ఎడ్యుకేషన్ వెంకట చారి, ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్, ఎస్టేట్స్ ఆఫీసర్ నవనీత, డి.వై.పి.ఎం ఆసిఫ్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ జే.పురుషోత్తం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 22-అక్టోబర్ (బుధవారం) నుండి తేది: 20న వంబర్ (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా శనివారం సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించ బడుతుందని అధికారులు తెలిపారు.

# హనుమాన్ గుడి పునః నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

## - గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి టెక్రియాల్ గ్రామంలో టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టేక్రియాల్ హనుమాన్ గుడి పునః నిర్మాణానికి 50వేల/ రూపాయలు విరాళం అందజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ ఇంక నా సహాసాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేద ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు, జాదవ్ శంకర్ రావు,ఊరుదొండ వనిత రవి, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, సలీం,చాట్ల వంశీ, మామిళ్ళ రమేష్,రంగ రమేష్, నర్సూర్ల మహేష్,కుంటి ఆంజనేయులు,లింగం శివ,పీ.కిష్టయ్య,పి శ్రీనివాస్, ఆంజనేయులు,పండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వందేళ్లఅవ్వకు ఆ కొడుకే సర్వస్వం? ఆ ఊరే ప్రాణం అడవే పంచ ప్రాణం?

**ఊరు పేరు తప్ప ఊరే లేని ఊరిలో ఆ అవ్వ నివాసం?**
**దట్టమైన అభయారణ్యంలో తల్లీ - కొడుకుల ఒంటరి జీవితం?**
**క్రూరమృగాల సంచారం కనీసం - సరైన దారి కూడా లేని ఆ ప్రాంతం?ఉండేందుకు సరైన ఇల్లు లేకున్నా ఆ - గుడిసెలోనే ఏడు దశాబ్దాల నివాసం!**
**- ఉన్న ఊరిని కన్న తల్లిని విడవని- వీరి జీవనం ఈ సమాజానికి పాఠం**

**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



ఊరంటే గుడి, బడి, పాడి పంటలు, పొలాలు, ఆత్మీయంగా పలకరించే ఇరుగు పొరుగు, చుట్టాలు, బంధువులు. కానీ అక్కడ అవేమి కనిపించవు అసలు చెప్పాలంటే అక్కడ ఊరే లేదు. సరిగ్గా 70 ఏళ్ల క్రితం 250 పైగా గడపలతో చుట్టు దట్టమైన అడవితో ఒక స్వచ్ఛమైన గూడెం ఇక్కడ ఉండేది. కాల గమనంలో ఆ ఊరు మాయమైంది. కానీ వందేళ్లు దాటిన ఓ అవ్వ మాత్రం ఆ ఉరే ప్రాణంగా ఆ అడవే పంచ ప్రాణంగా జీవనం సాగిస్తుంది. చుట్టు దట్టమైన అడవి నిత్యం క్రూర మృగాల సంచారం కనీసం సరైన దారి కూడా లేని ప్రాంతం. అలాంటి ఓ ప్రాంతంలో 7 దశాబ్దాలు గా జీవనం సాగిస్తోంది ఓ అవ్వ. ఉండేందుకు సరైన ఇల్లు కూడా లేకపోయినా, ఆ పూరి గుడిసెలోనే కాలం వెళ్లదీస్తోంది. అలా అని ఆ అవ్వకు ఎవరు లేరనికాదు. ఐదుగురు కొడుకులు ఐదుగురు కూతుళ్లు. వాళ్లకు మరో 25 మంది వారసులు. ఆ వారసులకు మరో 30 మంది సంతానం.. జగమంత కుటుంబం ఉన్నా.. ఉన్న ఊరును భర్త కట్టించిన గూడును వదిలి వెళ్లలేక అడవే ప్రాణంగా బ్రతుకు సాగిస్తోంది. ఎన్ని కష్టాలున్నా కట్టె కాలే వరకు ఈ అడవే నా ఇల్లు అంటోంది. సర్కార్ దయ తలచి కరెంట్, నీళ్ల కష్టాలు తీరిస్తే, అదే పది వేలు అంటోంది ఆ గిరిజన తల్లి. చిన్న కొడుకు సాయంతో కాలం వెళ్లదీస్తున్న అడవిలో అవ్వ కథ తెలుసు కోవాలంటే ఊరు పేరు తప్ప ఊరే లేని ఊరిలో నివసించే అవ్వ పేరు కుర్సింగ రాంబాయి. వయసు అక్షరాల నూట ఒక్కటి. సెంచరీ దాటి ఠీవిగా నూటొక్క ఏళ్లతో పచ్చని అడవిలో జీవనం సాగిస్తోంది. ఒంటరిగా ఉంటుందా అంటే కాదు. కొడుకు కుర్సింగ అనంతితో కలిసి పూరింట్లో జీవనం సాగిస్తోంది. కొడుకు అనంతి వయసు 56 ఏళ్లు.అసలు రాంబాయి ఉండే ఊరు ఎక్కడా అని పరిశీలిస్తే పక్కాగా మన తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట మండలం బలరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మారు మూల గ్రామం జువ్విగూడ. కానీ ఇప్పుడు ఆ ఊరు పేరు తప్ప అక్కడ ఊరు లేదు. స్వాతంత్ర్యానికి ముందు ఇక్కడ 250కి పైగా కుటుంబాలతో ఈ పల్లె కళకళలాడింది. కాల గమనంలో ఈ గ్రామంలోని జనమంతా వలస వెళ్లిపోయింది. కానీ కుర్సింగ రాంబాయి ఆమె కుమారుడు అనంతుతో కలిసి ఇక్కడే ఉండి పోయింది. జువ్విగూడ గ్రామంలో మిగిలి ఉన్న ఏకైక నివాసం కూడా వీరిదే.1950 లో కుర్సింగ దాము కొడుకు ఇస్రు తో రాంబాయి వివాహం జరిగింది. ఇస్రు, రాంబాయిలకు ఐదుగురు మగ పిల్లలు, ఐదుగురు ఆడపిల్లలు జన్మించారు. రాంబాయి పెళ్లైన ఆరేళ్లకు అత్తమామలు చనిపోయారు. భర్త ఇస్రు పిల్లలతో కలిసి అటవీ ఉత్పత్తుల విక్రయంతో పాటు వ్యవసాయం చేస్తూ ఇక్కడే జీవితాన్ని కొనసాగించింది రాంబాయి. కాలగ మనంలో సరైన వసతులు లేవంటూ రాంబాయి ముగ్గురు కుమారులు వలస వెళ్లిపోయారు. ఐదుగురు కూతుర్లలలో ముగ్గురు చనిపోగా మిగిలిన ఇద్దరు పెళ్లిలు కావడంతో వారు ఇటు వైపే రావడం మానేశారు. వృద్ధాప్యం కారణంగా రాంబాయి భర్త ఇస్రు 20 ఏళ్ల కిందటే మరణించారు. చివరకు అందరూ దూరమైనా చిన్న కొడుకు అనంతు మాత్రం తల్లి రాంబాయి కోసం ఇక్కడే ఆగి పోయాడు.కొడుకు కుర్సింగ అనంతుకు ముప్పై ఏళ్ల క్రితమే వివాహం అవగా భార్య పెళ్లైన కొన్ని ఏళ్లకు అనారోగ్యంతో చనిపోయింది. అనంతుకు ఇద్దరు సంతానం కాగా వివాహం చేసుకుని వలస వెళ్లిపోయారు. భార్య చనిపోవడం పిల్లలు దూరమవడం తో కుంగిపోయిన అనంతు తల్లి రాంబాయి తో కలిసి ఉన్న ఊరిలోనే ఉండిపోయాడు.జువ్విగూడ ఇప్పుడు ఒకే ఒక్కఇల్లు తో కనిపిస్తుండగా ఆ ఊరికి చేరేందుకు సరైన దారి కూడా లేదు. చుట్టు కవ్వాల్ అభయారణ్యం ఉండగా నిత్యం ఈ ప్రాంతంలో క్రూరమృగాల సంచారం కొనసాగుతోంది. రాంబాయి ఉంటున్న ఇంటికి నీటి సౌకర్యం కూడా లేదు. కనీసం కరెంటు సౌకర్యం కూడా లేదు. అయినా ఈ ఊరిలోనే ఎందుకు ఉంటున్నారని ప్రశ్నిస్తే మాత్రం కంటి నిండా దుఃఖంతో ఉన్న ఊరును ఎలా వదిలి పెట్టాం అంటూ గోండి బాషలో సమాధానం ఇచ్చింది 101 ఏళ్ల రాంబాయి. కన్నతల్లి లాంటి ఈ ఊరు మీద ఉన్న మమకారంతోనే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇక్కడే నివాసం ఉంటున్నాం అని తెలిపాడు రాంబాయి కొడుకు అనంతు. అయిన వారు ఉన్నా ఎవరు పట్టించుకోరని కనీసం మా ఇంటి వైపు కన్నెత్తి చూడరని చిన్న తనంలో ఈ గూడెం నిండుగా కలకలాడేదని ఇప్పుడిలా ఒంటరి పక్షిలా మారిందంటాడు అనంతు. మా ఇద్దరిని సర్కార్ వాళ్లు కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూరిగుడిసెలో కాలం వెళ్లదీస్తున్న తమ ఇంటికి కనీసం కరెంట్ సరఫరా కూడా ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.అయితే ఈ అడవిలో ఉండబట్టే ఆరోగ్యంగా ఉన్నానని వందేళ్లు దాటినా ఇంకా తన పని తానే చేసుకుంటున్నానంటూ చెప్పు కొచ్చింది. పోయేలోగా నా వాళ్లను అందరిని ఒక్కసారి చూడాలని ఈ ఇంటికి కరెంట్ వస్తే అదే పది వేళని నేను పోతే నా కొడుకు అనంతు ఒంటరి వాడవుతాడేమో అన్న ఆవేదన తప్ప మరే భయం లేదంటోంది నిండు నూరేళ్ల రాంబాయి. తల్లి కోసం కొడుకు కొడుకు కోసం తల్లి ఉన్న ఊరిని కన్న తల్లిని విడవని ఈ ఇద్దరి జీవనం ఈ ఆధునిక సమాజానికి ఒక మంచి పాఠం. చల్లగా ఉండు అనంతూ! ఆ అడవి తల్లి నీడలో మీ అవ్వ సాక్షిగా!

# పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**- అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదానం**
**-ప్రజల రక్షణ కోసం పండుగలు సైతం త్యాగం చేస్తున్న పోలీసు**
**-రక్తదానం చేసిన 252 మంది -అమరవీరుల త్యాగాల ఫలితమే దేశం సురక్షితం- అత్యవసర సమయాలలో రక్తదానం మహోన్నతమైనది.**
**పెద్ది గారి రంజిత్ కుమార్**

**నీలగిరి వార్త అక్టోబర్ 25**
**వనపర్తి జిల్లా ప్రతినిధి**










అక్టోబర్ 21 ఈ నెల 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఎర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు,వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, వేణుగోపాల్, చిన్నంబావి ఎస్సై, జగన్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, మార్గ్స్ పోలీసు అధికారులు, సామాజిక కార్యకర్త ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ గంధం నాగరాజు, పోలీస్ సిబ్బంది, యువకులు, వివిధ విద్యార్థిసంఘాల యువత నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా పాల్గొని 252 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లాఎస్పీ రావుల గిరిగర్ మాట్లాడుతూ.. సమాజం కోసం,దేశం కోసం,రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగా లను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. ఈరోజు ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా జీవిస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం పోలీస్ వ్యవస్థ మాత్రమేనని ఆయన అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు వ్యక్తిత్వ పోటీలు. నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు మాటక త్రవ్యాలు పోలీసు వ్యవస్థ వంటి అంశాల పైన ఈ వ్యాసరచన పోటీలు ఓపెన్ హౌస్, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. పేదప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం,ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు.అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్య మవుతుందన్నారు. థలసేమియా, క్యాన్సర్, హిమోఫీలియా,రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి,ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దని ఎస్పీ అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలియజేసారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతీ 5 నెలలకొకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారు. రక్తదానం చేయడానికి ముంద ుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ఎస్పీ ప్రశంషా పత్రం, పండ్లు పంపిణీ చేశారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా 252 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, సేకరించి రక్తాన్ని నిస్వార్ధ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజేషన్(డబ్ల్యూ ఎస్ ఓ )హైదరాబాద్ సహకారంతో ఇండియన్ ప్రీవేంట్యూ మెడిసిన్( ఐపిఎం ) నారాయణ గూడ హైదరాబాద్ బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది.రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి, యువకులకు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజా సంఘాల నాయకులకు వనపర్తి జిల్లా,పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఅర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, ఎం,కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్ ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, పాన్ గల్ ఎస్సై కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఆత్మకూరు ఎస్సై నరేందర్, మదనాపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు, వనపర్తి టౌన్ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, నిస్వార్ధ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అరవింద్ జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది విద్యార్థులు, మహిళలు,వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,పత్రికా మీడియా మిత్రులు,తదితరులు పాల్గొన్నారు,

# నవంబర్ 1తేదీన ప్రారంభం కానున్న కామారెడ్డి ఛాంపియన్స్ లీగ్ క్రికెట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

క్రికెట్ క్రీడాకారులకు క్రీడా అభిమానులకు కామారెడ్డిలో ప్రారంభం కానున్నధని, కామారెడ్డి ఛాంపియన్స్ లీగ్ అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు విపుల్ జైన్, డాన్ దేవ, శ్రీకాంత్ రెడ్డి, రోహిత్ కుమార్, నవీన్ తదితరులు ప్రకటనలో తెలియజేయటం జరిగింది. పోటీలో పాల్గొనాలనుకునే వారు క్రింది నిబంధనలు పాటించాలని అన్నారు. 1.లెదర్ బాలు తో (గ్రేస్) ఆడించబడును2. మండలానికి ఒక టీముగా పాల్గొనాలని 3.కామారెడ్డి జిల్లా వాసులు మాత్రమే 4.ఎవరి కిట్టు వారిదే 5.ఎంపైర్ తుది నిర్ణయం 6.ప్రవేశ రుసుము 4,999/7.రంగు దుస్తువులు తెలుపు రంగు బంతి8.ధ్రువ పత్రాలు సమర్పించవలెను పాన్ కార్డ్ ఆధార్ కార్డ్ 9.మొదటి బహుమతిగా 24999/10.రెండో బహుమతిగా 11999/12.కామారెడ్డి జిల్లాలో పనిచేయు ప్రభుత్వం ఉద్యోగులు,పోలీసులకు మరియు వైద్యులకు ప్రవేశం కలదు13. ప్రవేశానికి చివరిది 29.10.202514. టోర్నమెంట్ ప్రారంభ తేదీ 1.11.202515. ఐసీసీ %ు%20 రూల్స్ వర్తిస్తాయి అని తెలియజేయటం జరిగింది.మిగతా వివరాలకై కింది నెంబర్లకు సంప్రదించగలరు.98855879827036125805738648514290146966O6.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు...

**శ్రీరంగాపురం కాలనీ, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ , బిగ్ టీవీ సహకారం తో..**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ ,మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం గణేష్ మండపం వద్ద శ్రీ రంగాపురం కాలనీ నందు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా వి. జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపి సి సి జనరల్ సెక్రెటరీ, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ 108 డివిజన్ కార్పొరేటర్, ముప్వ సత్యనారాయణ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,పువ్వాడ నయన్ రాజ్ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి శ్రీవిద్య మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సీఈఓ యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ , ఇటీవల రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు. సేవా ప్రస్థానంలో కీలక కార్యక్రమాలు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామితీ బాక్సులు పంపిణీ.. చలివేంద్రాలు మియాపూర్ డివిజన్‌లో వేసవిలో ఉచిత తాగునీరు, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ పోషకాహార పరిరక్షణ మెగా మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథ ఆశ్రమాల్లో ఆహార పంపిణీ ఆరోగ్యకరమైన భోజనాలు, వికలాంగుల కోసం ప్రత్యేక అవసరాలు అవసరమైన సామగ్రి పంపిణీ, ఆహారంతో పాటు పుస్తకాలు వికలాంగుల కోసం జీవనో పాధి, విద్యా మద్దతు, యువత కోసం క్రీడా ప్రోత్సాహం అవార్డులు, క్రీడా కిట్లు పంపిణీ,వాలీబాల్, కేరమ్ బోర్డులు పంపిణీ వినోదం కోసం ఆట పరికరాలు, ఉచిత మందుల పంపిణీ అవసరమైన వారికి ఆరోగ్య సహాయం, బెడ్ షిట్ ల పంపిణీ హైజీన్, సౌకర్యం కోసం, దృష్టి పరీక్షల శిబిరాలు ఉచిత కంటి పరీక్షలు, కన్సల్టేషన్,పేద విద్యార్థులకు ఫీజు సహాయం విద్యను కొనసాగించేందుకు మద్దతు, కాలెండర్ విడుదల పంపిణీ సంఘీకతకు మార్గదర్శకంగా మహిళా దినోత్సవ వేడుకలు ప్రేరణాత్మక మహిళలకు గౌరవం, గ్రేస్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ప్రేమను ఆహార రూపంలో పంచడం,జి హెచ్ ఎం సి కార్మికులకు ఫుడ్ డ్రైవ్ ఫ్రంట్‌లైన్ వర్కర్లకు కృతజ్ఞత,సమ్మర్ కూలింగ్ స్టేషన్లు ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలు యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన




పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, నిర్వాహకులను, వైద్యులను అభినందించారు..అనంతరం యల మంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే “ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మంది కి అవసరమైన వైద్య సహాయం అందించడంలో మా ప్రయత్నం విజయం సాధించింది. మియాపూర్ డివిజన్‌లోని ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము” అని తెలిపారు.అలాగే, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ హాస్పిటల్, యాజమాన్యానికి ఉచిత రవాణా మరియు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆరోగ్యమేలుకు, మెరుగైన ఆరోగ్య పరిష్కారాలను అందించేందుకు చేసిన గొప్ప ప్రోత్సాహక చర్యలకు సహకారం అందిస్తున్న బిగ్ టీవీ మేనేజ్మెంట్ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా శ్రీ రంగాపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.సుమారుగా 600 లమంది కి పైగా వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో కేశవ్ రావు (అధ్యక్షులు), బి ప్రసాద్ (ఉపాధ్యక్షులు), కెకె మూర్తి రాజు (జనరల్ సెక్రటరీ), రమేష్ పి (జాయింట్ సెక్రటరీ), శ్రీరాములు (కోశాధికారి), గోపాల్ , ఎం.ఎస్.ఎన్. రాజు , షాబుద్దీన్ గారు, రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ , పట్వారీ శశిధర్, మర్రపు గంగాధర్, ఆలపాటి శివాజీ, కావూరి ప్రసాద్, రావిపాటి వెంకటేశ్వర్లు, కనిగంటి ప్రభాకర్, పట్టాభి నల్లూరి, మన్నేపల్లి సాంబశివరావు, రావిపాటి కోటేశ్వరరావు, రాచమల్ల భాస్కర్ గౌడ్, సిహెచ్ సాంబయ్య, రాజేశ్వరి వెంకటేశ్వర్లు, మిర్యాల ప్రీతం, సాయి కృష్ణ, సాధన, సత్య రెడ్డి, తాండ్ర రామచంద్ర గౌడ్, పద్మిని ప్రియదర్శిని, వెంకటేష్, గోకినపల్లి రమేష్, శివ ముదిరాజ్ ప్రవీణ్, నాగ సాయి, నరేష్, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్న చారి, నాగ సాయి బొబ్బ, మధు, శరత్, రాధా కృష్ణ, శివ ప్రసాద్, సర్దార్, నరేష్, కర్రి నాని, తులసి, నరేష్, దినేష్ గౌడ్, కార్తీక్, కేవీ రావు, బాషా, రవి, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్,

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల పై నిరంతరం తనిఖీ చెయ్యండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్ లు రవాణా కార్యాలయం అధికారికి సిపిఐ వినతి.**

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కర్నూలు లో జరిగిన బస్సు ప్రమాదం చాలా బాధాకరమని దానికి గల కారణం ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యల నిర్లక్ష్య వైఖరి కాబట్టి వెంటనే అలాంటి ట్రావెల్స్ మన పరిధిలో ఉంటే చట్ట పరమైన చర్యలు తీసుకోవల్సి నేడు సిపిఐ ఆధ్వర్యంలో సుచిత్ర లో గల ఆర్ టి ఏ కార్యాలయంలో అధికారి రఘునందన్ గౌడ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ సంఘటన చాలా బాధాకరమని,ఆ ప్రమాదం సంఘటనతోనైనా అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ చేసే మోసలను గ్రహించి మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా ఇక్కడి ట్రావెల్స్ యాజమాన్యలను పిలిపించి తగు సూచనలు చెయ్యాలని,ఎవ్వరు కూడా నకిలీ రిజిస్ట్రేషన్ లేకుండా నకిలీ లైసెన్స్ గల డ్రైవర్లను పెట్టకుండా,ఇతర రాష్ట్రాల పెర్మిషన్ తో ఇక్కడ నడపకుండా చెయ్యాలని కోరారు. రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ పై నిఘా ఉంచి అవకతవకలు లేకుండా చూస్తామని దానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్,నాయకులు కిష్టయ్య,గోపి లు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మాన సభ పాల్గొన్న సాయిబాబా..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిధిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్యామలాదేవి 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడుతూ సాయిబాబా ఆమెను ఘనంగా సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయులందరూ సాయిబాబా ను శాలువా కప్పి సన్మానించి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ,ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య ,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి, రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం, జె.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ, సయ్యద్, టియూపిఎస్ అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మన్యంకొండ, శివ శంకర చారి, ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మండలంలోని క్రియాశీల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేతలు

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారితో కలిసి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలుపించేందుకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమే అన్నారు.. చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎం.టి.ఎ.ఆర్ పరిశ్రమలో మాజీమంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ గెలుపు..

**పరిశ్రమ ఆవరణలో విజయోత్సవ సంబరాలు..**

నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:



బాలానగర్ పారిశ్రామిక వాడలో గల ఎం.టి.ఏ.ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ లో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో మాజీమంత్రి,బి.ఆర్.టి.యు యూనియన్ అధ్యక్షులు మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించారు.పరిశ్రమలో మొత్తం 463 ఓటర్లు ఉండగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ బి.ఆర్.టి.యు అధ్యక్ష బరిలో డాక్టర్.వి.శ్రీనివాస్ గౌడ్ కు193 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి బి.ఎం.ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ.ఎం.రఘునందన్ రావు కు187 ఓట్లు రాగా సిఐటియు అభ్యర్థి చుక్కా రాములకు 83 ఓట్లు వచ్చాయని దీంతో బి.ఆర్.టి.యు అధ్యక్ష అభ్యర్థి మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ సమీప ప్రత్యర్థి బి.ఎం.ఎస్ అభ్యర్థి ఎం.రఘునందన్ రావు పై 6 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పరిశ్రమ ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య సారధ్యంలో కార్మికులతో కలిసి స్వీట్లు తినిపించుకుంటూ పరిశ్రమ ఆవరణలో బాణసంచా కాలుస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య మాట్లాడుతూ ఇది ముమ్మాటికి కార్మికుల విజయమెనని తెలిపారు.కార్మికుల సంక్షేమం కోసం గతంలో బి.ఆర్.టీయూ పనిచేసిందని ఇప్పుడు కూడా అదే నమ్మకంతో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సారధ్యంలో కార్మికుల అభ్యున్నతికి,వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తమ ప్యానల్ ను ఎంతో నమ్మకంతో గెలిపించిన కార్మికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సేవకులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదర సమానులైన ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య ను ఇతర నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ యాదవ్,అక్కిరెడ్డి,మాయ బాలనర్సయ్య, కిరణ్, రాజేష్, సుధాకర్, కిశోర్,ఇతర కార్మిక నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్లకొండ గ్రామంలోని శివ పార్వతుల దేవాలయంలో ఉన్న పురాతన జైన విగ్రహాలను పరిరక్షిస్తామనీ తెలిపిన

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

.శనివారం ఆయన ఎల్ల కొండశివాలయాన్ని సందర్శించి శివ పార్వతుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో ఉన్న వందల ఏళ్ల నాటి జైన విగ్రహాలను పరిశీలించిన అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ..ఎంతో ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుండా ఉండిపోవడం బాధాకరమని అన్నారు. గ్రామంలో జైన మతస్థులు లేకపోవడం,ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతి లో ఉంటాయన్నారు. అందువల్ల ఆ విగ్రహాల ప్రాముఖ్యతను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి లేదా హైద్రాబాద్ కు తరలిస్తే బాగుంటుందని, జైన మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని, అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇందుకు గ్రామ పెద్దలు స్పందిస్తూ అతి పురాతన దేవాలయము అయినందున విగ్రహాలను తరలించరాదని కలెక్టర్ ను కోరారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలని కల్లెక్టర్ ను కోరారు. అనంతరము గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన దేవాలయాన్ని, మరియు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాలను పరిశీలించారు.ఈ కార్యక్రమమలో ఏం పి డి ఓ అనురాధ , తహసిల్దార్ బుచ్చయ్య, ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరలు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్లు అక్టోబర్ 30 లోపు బ్యాంకు గ్యారంటీలను అందజేయాలని సూచించిన

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



శనివారం కలెక్టరేట్ లోని అదటపు కలెక్టర్ ఛాంబర్ లో బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, ఖరీఫ్ కు సంబంధించిన సీఎంఆర్ తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ 100 శాతం బ్యాంకు గ్యారంటీ లతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ను నవంబర్ 12 లోపు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో లక్ష 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యము వస్తుందని అంచనాలతో మిల్లర్లు సిద్ధంగా ఉండాలని అందుకు అనుగుణంగా ఏర్పాటు సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్ జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలేశ్వర్ గుప్త, శ్రీధర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయస్థాయి పోటీలలో ఎన్నిక కావడం పట్ల దేవరకొండ ఆర్కే సేవ ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా విద్యార్థిని సన్మానించారు. ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ -14 బాలికల విభాగంలో దేవరకొండ నుండి కబడ్డీ మాస్టర్ చరణ్ ఆధ్వర్యంలో పఠాన్ చెరువు లో జరిగిన కబడ్డీ పోటీలకు వెళ్లిన క్రీడాకారులలో జాతీయ స్థాయి లో రాష్టం నుండి ఇద్దరు ఎంపిక అవడం అందులో మన దేవరకొండ నుండి వి. ఉదీపాన ఎంపిక అవ్వడం మనకు ఎంతో గర్వ కారణం అని ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ కొనియాడారు. ఈ సందర్భంగా త్వరలో గుజరాత్ లో జరిగే పోటీలకు మా వంతు సహాయం చేస్తారని చెప్పారు. కోచ్ చరణ్ వారి పట్ల శ్రద్ధ,వారిలో నైపుణ్యం పెంపోంధించి జాతీయ స్థాయి లో ఎంపిక అయ్యేలా ప్రోత్సహించిన తీరు అభినందనియం అని సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్ తెలిపారు. అనంతరం వారిని ఫౌండేషన్ సభ్యులు సన్మానం చేసి జ్ఞాపికను ప్రదానం చేసారు. కోచ్ చరణ్ మాట్లాడుతూ వారికీ సహకరించిన ధన్యవాదములు తెలుపుతూ జాతీయ స్థాయి లో ఎంపికైన ఉదీపాన కు చేయూత, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, జనరల్ సెక్రటరీ పొట్ట విజయ్ కుమార్, మాస్టర్ జగన్,శరత్, గుండాల వెంకట్ యాదవ్,కొండ ప్రేమ్ కుమార్, టీ. ప్రతాప్,ఆకాష్,జగన్, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

## కళాశాల నూతన భవనం నిర్మిస్తాం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. 1961 నుండి 2025 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కోర్ కమిటీ సమావేశం శనివారం కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ విద్యార్థి నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని నూతన భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి తో సంప్రదించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. విద్యా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నూతన ఫర్నిచర్ ఇతర విభాగాలను ప్రభుత్వం అందించిన ఎడల విద్యా కమిటీ పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థి సీనియర్ న్యాయవాది శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ సభ్యులు చిలువేరు కాశీనాథ్ మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం కళాశాల చరిత్రను తిరిగి పునర్వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని అందుకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. పూర్వ విద్యార్థుల విద్యార్థులను సమన్వయం చేస్తూ ఏర్పాటుచేసిన కమిటీ నిర్వాహకులైన లాలు నాయక్ రమావత్ ఎస్. రాము చౌహాన్ ఇల్లందుల శ్రవణ్ కుమార్ లను అభినందిస్తున్నట్లు తెలిపారు.




ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధి పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, పూర్వ విద్యార్థుల పున్న వెంకటేశ్వర్లు, నక్క వెంకటేష్ యాదవ్ , వనం చంద్రమౌళి, బుడిగ వెంకటయ్య ముదిరాజ్, బండారు అశోక్, గాజులు ఆంజనేయులు, కేతావత్ లాలు నాయక్, బండారు కొండయ్య, పగిడిమర్రి రాధా రాణి ,వనం పద్మ, గాజుల రాజేష్ , బండారు వెంకటరమణ, చంద్రుడు, నరసింహ పండ్ల శీను , పాషా, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, నక్క సంజీవ్ కుమార్ యాదవ్ , కంబాలపల్లి ఆనంద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలో 20,463 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

## 3041 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక ఆదివారం జాబ్ మేళా వాయిదా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 25**

మునగాల:హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించినమెగా జాబ్ మేళాకు ఆన్లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అయా విభాగాల వారిగా ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు. శనివారం రాత్రి ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఐటీ,ఎడ్యు టెక్నాలజీ మరియు స్కిల్స్ ట్రైనింగ్ విభాగంలో ఇంటర్వ్యూలకు 5547 మంది అభ్యర్థులు హాజరు కాగా,827 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 370 మంది అభ్యర్థుల ఉన్నత అర్హతల ఆధారంగా షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్లు తెలిపారు. అలాగే సర్వీస్ మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 3850 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా,391 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, 804 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టు రూపొందించినట్లు తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ మరియు టెక్నికల్ రంగంలో 4520 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా,610 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. బ్యాంకింగ్ ఫైనాన్స్ మరియు ఇన్సూరెన్స్ విభాగంలో 2440 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా,713 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఫార్మా హెల్త్ కేర్ మరియు హాస్పిటాలిటీ విభాగంలో 2167 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా,210 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, మరో 195 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించామని చెప్పారు. ఆటోమొబైల్స్ రంగంలో 952 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా ,102 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,154 మంది అభ్యర్థుల షర్ట్ లిస్టును సిద్ధం చేశామని తెలిపారు. లాజిస్టిక్ మరియు ఎయిర్ పోర్ట్ రంగంలో 1047 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా,188 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కు ఎంపిక అయ్యారని,10 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించినట్టు చెప్పారు.



ముందుగా జాబ్ మేళా ను రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ,ఇతర ప్రదేశాలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉన్న కారణంగా కొన్ని కంపెనీలు మాత్రమే ఆదివారం జాబ్ మేళాకు హాజరవుతున్న దృష్ట్యా ఆదివారం నిర్వహించదలచిన జాబ్ మేళాను వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. తిరిగి ఈ జాబ్ మేళాను ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. హుజూర్ నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాను విజయవంతం చేయడంలో సహకారం అందించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్,ఎస్పీ అధికారులు,సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మునగాలమండల వ్యాప్తంగాఘనంగా నాగుల చవితి వేడుకలు

**మునగాల ప్రతినిధి**

**నీలగిరి వార్త:, అక్టోబర్ 25**



మునగాల:నాగులచవితి వేడుకల్ని శనివారం మండలప్రజలు ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో మరియు నాగులమ్మ పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేశారు, మండల కేంద్రం లోని స్థానిక పురాతన నాగులమ్మ దేవస్థానం నందు మునగాల గ్రామ ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుండి బారులు తీరి పుట్టలో ఆవుపాలు పోసి కోడి గుడ్లు పెట్టి, పసుపు కుంకుమలు పాలు పండ్లు పంచదారను నాగులమ్మకు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నాగులమ్మదేవాలయ కమిటీ చైర్మన్ దేవినేని శ్రీలత ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మండలం లోనివివిధ గ్రామాల నుంచి మాలాధారణ స్వీకరించిన స్వాములు మరియు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈకార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ దేవినేని శ్రీలత, దేవినేని త్రిలోక్ చౌదరి, గింజుపల్లి రమేష్, మరియు ఆలయకమిటీసభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణరాష్ట్రపత్తి రైతుల నూతన కమిటీకి కో కన్వీనర్ గా ఎన్నికైన షేక్ సైదా

**మునగాల ప్రతినిధి**

**నీలగిరివార్త: అక్టోబర్ 25**



మునగాల: జనగాం జిల్లా కేంద్రంలో రాష్ట్ర పత్తి రైతుల సదస్సు జరిగినది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటిరంగారెడ్డి, హాజరైనారు. పత్తి రైతుల రాష్ట్రనూతనకమిటీ 19 మంది తోఎన్నుకోవటంజరిగినది. అందులో భాగంగా సూర్యాపేట జిల్లా నుండి షేక్ సైదాను కో కన్వీనర్ గా ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులకు గిట్టుబాటు ధరకల్పించాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని పత్తి రైతులను ఆదుకుంటామనిఅన్నారు. సీసీఐ ద్వారా పత్తిని వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభ చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పత్తి రైతుల సదస్సులో నన్ను కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు, నా ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నిరుద్యోగులకు సువర్ణ అవకాశం మెగా జాబ్ మేళా గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 25**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామపంచాయతీకి చెందిన పంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు, హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో శనివారం జరిగిన మెగా జాబ్ మేళా, కు నీటిపారుదల మరియు పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి, సారథ్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి విధి నిర్వహణలో భాగంగా విధులు నిర్వహిస్తూ నిరుద్యోగుల నుండి అప్లికేషన్లు తీసుకుంటున్న పంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగులకి సువర్ణ అవకాశమని, ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా నిరుద్యోగులు జాబ్ మేళాను వేలాదిమంది తరలి వచ్చి,సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ జాబ్ మేళా కార్యక్రమంలో నేను పాల్గొనడంచాలా ఆనందదాయకంగాఉందనివారు ఈసందర్భంగాఅన్నారు.




# వనపర్తి మర్రికుంట చెరువు వల్ల ప్రజలకు ముప్పు

## - మర్రికుంట చెరువు అలుగు నీళ్లను దారి మల్లడంతో ప్రజల కష్టాలు
## - నిత్యం జిల్లా కలెక్టర్ ఎస్పీ పర్యటించే ప్రధాన రహదారి పై రాకపోకలకు అంతరాయం
## - వరద కాలనీలలో పర్యటించిన బిజెపి పార్టీ బృందం
## - బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్, జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆరోపణ
## పెద్దిగారి రంజిత్ కుమార్

**నీలగిరి వార్త అక్టోబర్ 25**

**వనపర్తి జిల్లా ప్రతినిధి**

గత రాత్రి ఆకస్మికంగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా వనపర్తి జిల్లా కేంద్రంలో పలు కాలనీలు జలది గ్బంధంలో చిక్కుకొని ప్రజలు విలవిలలాడుతున్నారు. శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని వనపర్తి నుంచి పెబ్బేరు వెళ్లే ప్రధాన రహదారి మరికుంట చెరువు నుంచి అలుగునీరు ఉధృతంగా ప్రవహిస్తూ పలు కాలనీల ప్రజలు పడుతున్న ఇబ్బందులను శనివారం వనపర్తి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ నేతృత్వంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, పెద్దిరాజు, తదితర బిజెపి బృందం మర్రికుంట చెరువు నుంచి రోడ్డుపై ఏరులై పారుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం పూర్వం మర్రికుంట చెరువు కింద వ్యవసాయ భూములకు మూడు తుమ్మల ద్వారా సాగునీరు అందుతుందని ఒకప్పుడు ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములు పంటలు పండుతున్న రోజుల్లో చెరువు నీరు రైతులు వినియోగించుకున్న సందర్భాలు ఉన్నాయని రాను రాను జిల్లా కేంద్రం విస్తరించిపోవడంతో మర్రికుంట ప్రాంతంలో 9వ వార్డు ప్రజలు నివాస గృహాలు ఇంటి స్థలాలు కొనుగోలు చేసుకొని ఒక పెద్ద కాలనీగా అవతరించిన నేపథ్యంలో మరికుంట చెరువులోని మూడు తుమ్ములను మూసి వేయడం జరిగిందని అయినప్పటికీ మరి కుంట చెరువు అలుగు నీరు గతంలో వెళ్లే మార్గంలో కాకుండా దారి మళ్లించి కొంత మంది కాంటాక్ట్ పనుల కోసం స్వార్థం కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం కాంట్రాక్టు పనులు చేయడం ప్రజలకు అసౌకర్యంగా మర్రికుంట ప్రధాన రహదారిపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం ఉపయోగం లేకుండా పోతుందని బిజెపి పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. మర్రికుంట చెరువు అలుగు నీరు ప్రవహించేందుకు దిగువ ప్రాంత ప్రజలకు దిగువ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టవలసి ఉన్నప్పటికీ అవసరం ఉన్నచోట బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా అవసరం లేని చోట బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని బిజెపి పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో అతిపెద్ద ప్రధాన రహదారిగా వనపర్తి నుంచి పెబ్బేరు వెళ్లే ప్రాంతం అంతేకాక ముఖ్యంగా మర్రికుంట ప్రాంతంలో జిల్లాకు గుండెకాయ లాంటి జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం తో పాటు, మెడికల్ కళాశాల, ఇటీవల నూతనంగా కోర్టు భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం కూడా జరిగింది. అంతేకాక మర్రికుంట ప్రాంతంలో ఇప్పటికే కేంద్రీయ విద్యాలయం, నర్సింగ్ కళాశాల కూడా అక్కడే నిర్మాణం చేపట్టడం, రాబోయే రోజుల్లో అనేక ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు మరికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న సందర్భంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. అయినప్పటికీ నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పై జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ జిల్లా మంత్రులు శాసనసభ్యులు రాజకీయ ప్రముఖులు నిత్యం రాకపోకలు చేస్తున్నప్పటికీ మర్రికుంట రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు



తీవ్ర అంతరాయం జరిగిన కూడా ఏ ఒక్క నాధుడు పట్టించుకోవడంలేదని బిజెపి పార్టీ నాయకుడు మున్నూరు రవీందర్ జిల్లా అధ్యక్షుడు డి, నారాయణ పెద్దిరాజు, తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే ఈ దుస్థితి ఉన్నప్పటికీ గత పాలక ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఇప్పటివరకు మర్రికుంట చెరువు వరద ఉధృతి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. గత కొన్ని రోజుల క్రితమే కురిసిన భారీ వర్షాల వల్ల అప్పుడు కూడా ఇదే దుస్థితి ఇదే పరిస్థితి ఉన్న నేపథ్యంలో బిజెపి పార్టీ స్పందించి సమస్యను వెలుగులోకి తెచ్చినా కూడా జిల్లా కలెక్టర్ సంబంధిత ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో మళ్లీ ఈ భారీ వర్షానికి ప్రజలు మళ్ళీ ఇబ్బంది పడుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. మర్రికుంట చెరువు నీరు అడ్డదిడ్డిగా ప్రవహించడంతో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐజయ్య కాలనీ, సాగర్ కాలనీ, భగీరథ, కాలనీ, 31 వ వార్డు బసవన్న గడ్డ, తదితర కాలనీల లో ఇండల్లోకి నీరు ప్రవహించి విలువైన స్థిరాస్తులు ప్లాట్లు ఇండ్లు వర్షపు నీటికి నష్టం జరిగిన పట్టించుకునే నాధుడు దిక్కు లేదని ఆ కాలనీలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేసిన కూడా అధికారులు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎవరి పాపం వల్ల ఈ దుస్థితి జరుగుతుందో ప్రజలకు బిజెపి పార్టీ నాయకులు వివరించారు. పట్టణ మున్సిపాలిటీలో మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మరొకపక్క ఇరిగేషన్ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల గత వర్షాకాలం సీజన్ లో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఇల్లు ప్లాట్లు వ్యవసాయ భూములు, రోడ్లు భవనాలు, మున్సిపాలిటీ రోడ్లు ఇప్పటికే మరమతు చేయలేదని ఆరోపించారు. కాంట్రాక్టు పనులు కమిషన్ల పై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై ఎందుకు లేదని ప్రశ్నించారు. మర్రికుంట చెరువు నీళ్లు ప్రస్తుతం వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడడం లేదని దిగువ కాలనీ ప్రజలు ఇండ్లు నిర్మించుకున్న అందునా పట్టణం విస్తరించిందని అందువల్ల 3 తూములను మూసివేసినప్పటికీ చెరువు యొక్క అలుగు నీరును ప్రవహించే తీరును దారిని మలిపి కొంతమంది రాజకీయ నాయకులు కాంట్రాక్టు పనుల కోసం ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ ప్రజలకు శాపంగా తయారైనట్లు ఆరోపించారు. వాళ్ల పాపం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని బిజెపి నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు, ఇంటి స్థలాల యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని మర్రికుంట చెరువు అలుగునీరు ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన అక్రమాలు అవినీతిని పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

# డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వ విద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహారిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని. చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పొక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్. ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని. చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు



చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వాయ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయ డంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుందాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని. పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# 40వ డివిజన్ లో వైభవంగా నాగుల చవితి పూజలు

### పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డివిజన్లోని మంకీ ఫుడ్ కోర్ట్ లో ఉన్న నాగదేవత పుట్ట భక్తులకు ఉపయోగపడు విధంగా అభివృద్ధిపరుచుటకు వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బా జ్పాయ్ గార్ల దృష్టికి తీసుకు వస్తానని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు పుట్ట వద్ద కొంత అసౌకర్యంగా ఉన్నందున భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు నాగుల చవితి సందర్భంగా 40 డివిజన్లోని మంకీ ఫుడ్ కోర్ట్ లో ఉన్న నాగదేవత పుట్టకు ప్రజలు ఘనంగా పూజలు నిర్వహించినారు భక్తులు అనేక మంది పుట్టులో పాలు పోసి టెంకాయలను కొట్టి పూలను పండ్లను ప్రసాదములను సమర్పించినారు వేద బ్రాహ్మణులైన సరస్వతీభట్ల నాగరాజు శర్మ ఈశ్వర్ శర్మ ప్రదీప్ శర్మ లు వాల్మీక పూజ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహించినారు ఈ పూజలో పాల్గొన్న వారికి సర్ప దోషములు తొలగిపోతాయని సంతాన ప్రాప్తి పొందుతారని కల్యాణములు జరుగుతాయని వృత్తి విద్య వ్యాపారంలో రాణించగలుగుతారని వేద బ్రాహ్మణులు తెలియపరిచినారు. ఈ పూజా కార్యక్రమంలో ఉల్లి కవిత, పోతుల స్వప్న, రజిత, స్వాతి, స్వప్న, ధనలక్ష్మి ,పల్లవి, రాజ్యలక్ష్మి, పద్మ, శ్రీదేవి, మరుపల్ల గౌతం, పోతుల రామ్, రమేష్, వేణుగోపాల్, అడప ఏక నాదం లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతాంగం

### 1168 కోట్ల రూపాయల యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను తక్షణమే చెల్లించకపోతే మంత్రులు ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి తప్పదుసకాలంలో మొక్కజొన్న పత్తి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం.మద్దతు ధరతో రైతుల పంటలను కొనాలి.రైతుల చలో కలెక్టరేట్ ధర్నాలో పాల్గొన్న. ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే సరైన మద్దతు ధర కల్పించకుండా పరోక్షంగా మార్కెట్ దోపిడీకి సహకరిస్తూ రైతాంగాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే యాసంగి వరి ధాన్యం బోనస్ రైతుల ఖాతాలో జమ చేయకపోవడమేనని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో రైతుల యాసంగి వరి ధాన్యం బోనస్ తక్షణమే చెల్లించాలని, సకాలంలో వరి పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మార్కెట్ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని చెబుతూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహారిస్తున్నదని సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత యాసంగిలో కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు లక్షల టన్నుల ధాన్యాన్ని లక్షలాది మంది రైతుల వద్ద సేకరించి నాలుగు నెలలు దాటిన రైతులకు రావలసిన 1168 కోట్ల రూపాయల బోనస్ డబ్బులను మాత్రం రైతులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో జీతాలు అలవెన్సు తీసుకుంటూ అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం రావాల్సిన డబ్బులను ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాలం వరి ధాన్యం సైతం చేతికి అందే స్థితిలో ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే రైతుల బోనస్ డబ్బులను అందించాలని లేకపోతే రైతులను సమీకరించి ఎమ్మెల్యేలు మంత్రుల ఇండ్లను ముట్టడించక తప్పదని




హెచ్చరించారు. ప్రభుత్వం ముందస్తు రైతుల పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతులు తమ పంటలను అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల దళారులకు లబ్ధి చేకూతున్నది తప్ప రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేకపోగా తీవ్రంగా దోపిడికి గురి అవుతున్నారని ఇప్పటికే మొక్కజొన్న రైతులు మద్దతు ధర కన్నా 500 నుంచి 600 రూపాయలు క్వింటాకు నష్టపోయారని ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే పత్తి దిగుబడి తగ్గి రైతులు ఇబ్బందులు పడుతుంటే పండిన కొద్ది పాటి పంటను వ్యాపారులు దళారులు క్వింటాకు 6000 మించి కొనడం లేదని దాంతో 2100 రూపాయలు క్వింటాకు నష్టపోతున్నారని ఎలాంటి పరిస్థితుల్లో తక్షణమే సిసిఐ కొనుగోలు కేంద్రాలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి మద్దతు ధరతో వరి పత్తి పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కన్నా తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి మెమోరాండం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ సహాయ కార్యదర్శి గోనె రామచందర్ రైతు ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ వంగల రాగసుధ మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి గుగులోత్ అరుణ్ నాయక్ ఐతమ్ నాగేష్ శివ కుమారస్వామి బుడిమే సురేందర్ కలకోట్ల యాదగిరి ఎల్లబోయిన రాజు గణిపాక ఓదెలు సింగారపు దాసు జక్కా అశోక్ విజయ రాంబాబు మల్లయ్యలతోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# నేను రాను బిడ్డో ప్రభుత్వ దవాఖాన కు అన్నది నిజం చేస్తున్న

### - వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సిబ్బంది తీరు
### .- నిరుపేద రోగులపై ఎందుకింత చిన్నచూపు
### .- మానవత్వం మంట కలుపుతున్న సంఘటనలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఎంజిమ్ హాస్పిటల్ లో ఇద్దరి పసిపాపలకు ఒకే సిలిండర్ అమర్చిన దృశ్యం అందర్నీ కలిచి వేసింది వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనలు సిబ్బంది వైద్యులు అవలంబిస్తున్న తీరు పట్ల ప్రజలు మండిపడుతున్నారు.వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ లో ఇద్దరు పసిపాపలకు ఒకే సిలిండర్ అమర్చి ఒక కేర్ టేకర్ కూడా వెంబడించకుండా సీరియస్ గా ఉన్న పిల్లలను పరీక్షలకు తరలించడం లో కుటుంబ సభ్యులు ముఖ్యపాత్ర పోషించారు. ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కైనా ఎంజీఎం హాస్పిటల్ డాక్టర్ల,సిబ్బంది ఏమైనట్టు అని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇలాంటి సంఘటనలు తరచూ ఎంజీఎం లో జరుగుతున్న అధికారులు శాఖపరమైన చర్యలు చేపడుతున్న సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు ఈ అలసత్వానికి అంతం లేదా మీరు మారరా అని ప్రజలు ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజక వర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి %జ%, క్యాటగిరి



%ఱ% లలోని ఓటర్లను కేటగిరి %ూ% కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి %ూ% ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి %జ, ఱ% లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ దేవాలయంలో వైభవంగా నాగుల చవితి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి సభ్యుడు దేవాలయ అధ్యక్షుడు మీసాల ప్రకాష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నాగుల చవితి సందర్భంగా శ్రీ కనకదుర్గ మాత దేవాలయం నాగేంద్ర స్వామి దేవాలయంలో నాగుల పుట్టలో పాలు పోసి మొక్కులు సమర్పించుకుంటున్న కనకదుర్గా మాత దేవాలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ మహిళ భక్తులు నర్సంపేట రోడ్ లోని కనకదుర్గమాత దేవాలయం ఆవరణలో నాగేంద్ర స్వామి దేవాలయంలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు మహిళా భక్తులు పురాతరమైన నాగేంద్ర స్వామి దేవాలయంలో పుట్టలో పాలు పోసి మొక్కలు సమర్పించుకున్న మహిళా భక్తులు అని ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ తెలిపారు కోరిన కోరికలు తీర్చే జువ్వి చెట్టు కింద ఉన్న నాగేంద్ర స్వామి పుట్టలో పాలు పోసి దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు భక్తులు అర్చకులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం రోజున పి.ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో , టి యు డబ్ల్యూ జే ఐజేయు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ్ రాంచందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులు జాయింట్ సెక్రటరీగా బదావత్ బాలాజీ వరంగల్ ఆంధ్రపభ, కార్యవర్గ సభ్యులుగా గూగులోతు నరసింహ చెన్నారావుపేట మండలం ప్రజాపక్షం,గాదెం రవి దుగ్గొండి మండలం తెలుగు పత్రిక లను నియమించడం జరిగింది. అలాగే వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని కూడా నియమించడం జరిగింది.కమిటీ అధ్యక్షుడు గా కందుల శ్రీధర్ 99 వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రధాన కార్యదర్శిగా ఊరటి రాజు న్యూస్ నర్సంపేట, కోశాధికారి ఎండి నాజర్ వర్ధన్నపేట), ఉపాధ్యక్షులుగా తరాల రవితేజ స్వతంత్ర %ు౧% వరంగల్ ఈస్ట్, దైనం పల్లి చైతన్య సిటీ న్యూస్ వరంగల్ ఈస్ట్, అమ్మ రాజు 10 నర్సంపేట, సహాయ కార్యదర్శి లుగా బేతి ఉమాశంకర్ 5 వరంగల్ ఈస్ట్,సిద్ధోజు నితీష్ వరంగల్ ఈస్ట్, రవీందర్ మహా న్యూస్ వర్ధన్నపేట, కార్యవర్గ సభ్యులుగా... పెసరి రాజేంద్ర ప్రసాద్ భారత్ టుడే వరంగల్,మేరుగు రాము 6 నర్సంపేట,ఆగారపు స్వామి 6 నర్సంపేట, మునుగోటి అనిల్ కుమార్ వర్ధన్నపేట లను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు కూర్ణ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, జాయింట్ సెక్రటరీలు బొమ్మగాని సతీష్ కుమార్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు ఎండి హుస్సేన్ పాషా, బాబర్,అక్రమ్ లు పాల్గొన్నారు.



## ముదిగొండలో ఘనంగా లింగాల కమల్ రాజు పుట్టినరోజు వేడుకలు

ముదిగొండలో బీఆర్ఎస్ నాయకుల సందడి.

**ముదిగొండ, అక్టోబర్ 25, నీలగిరి వార్త.**

మాజీ జడ్పీ చైర్మన్, మధిర ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు పుట్టినరోజు సందర్భంగా ముదిగొండ హెడ్‌క్వార్టర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేసి కమల్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పోట్ల ప్రసాద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కాజా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి బిక్షం, మాజీ సర్పంచ్‌లు కోటి అనంతరాములు, అమరయ్య, సర్పంచ్ ఎం.శ్రీను పాల్గొన్నారు. యాదవ సంఘం అధ్యక్షుడు ధనియాకుల వీరస్వామి, చిరుమరి ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగయ్య, మోర్తాల సంజీవరెడ్డి, సోము సైదిరెడ్డి, కేతిరెడ్డి రంగారెడ్డి, కట్టకూరు దుర్గ, గురుమూర్తి, శంకర్, కమలాపురం శాఖ అధ్యక్షుడు నూక లింగస్వామి, చిరుమరి శాఖ అధ్యక్షుడు నాగభూషణం, తాటికొండ ఉపేందర్, సత్యనారాయణ రెడ్డి, ఖానాపురం శాఖ అధ్యక్షుడు బిక్షం, శీను, నాగార్జున, సువర్ణపురం శాఖ అధ్యక్షుడు అమరబోయిన వీరబాబు, ముదిగొండ శాఖ అధ్యక్షుడు తేరాల రామారావు, పొడుగు శీను, బత్తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కమల్ రాజు పట్ల అభిమానాన్ని వ్యక్తం చేశారు. మండల కమిటీ తరపున అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## ఇసుక అక్రమ రవాణాపై కఠిన నిఘా ఎస్సై కృష్ణ ప్రసాద్ పరిశీలన

**ముదిగొండ, అక్టోబర్ 25, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలంలోని గంధసిరి, పెద్దమండవ ప్రాంతాల మున్నేరు వద్ద ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసులు కఠిన నిఘా కొనసాగిస్తున్నారు. సీఐ మురళి ఆదేశాల మేరకు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల మున్నేరు నీటి ప్రవాహ పరిస్థితిని ఎస్సై కృష్ణ ప్రసాద్ సిబ్బందితో కలిసి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ః "మున్నేరు ప్రవాహం పెరిగిన సమయంలో ఎవరూ ఇసుక రవాణా ప్రయత్నం చేయకూడదు. అక్రమ రవాణా జరిపే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. పోలీసు బృందం మున్నేరు ఒడ్డున పహారా ఏర్పాటు చేసి నిఘా కొనసాగిస్తోంది.



## నాగుల చవితి సందర్భంగా నాగమయ్య గుడిని సందర్శించిన

జిల్లా జడ్జి నిర్మల గీతాంబా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నాగుల చవితి పర్వదిన సందర్భంగా ఖమ్మం రోడ్ లోని నాగమయ్య ఆలయాన్ని జిల్లా జడ్జి నిర్మల గీతాంబ శనివారం నాడు సందర్శించారు. ఆలయ ఈవో పి ప్రసాద్, ఆలయ పూజారి జాగర్లపూడి రాంశర్మ , దేవస్థానం ఫౌండర్ అండ్ చైర్మన్ తోట నర్సలింగం, ఆలయ ధర్మకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె నాగేంద్ర స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శంకేసి అనిల్ కుమార్, వనం వేణు, ఈదుల లావణ్య, విలా సాగరం సంధ్య, వడ్లకొండ జగన్నాథం, కాంగ్రెస్ నాయకులు జినుక రమేష్, దాసి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 4 మద్యం షాపుల టెండర్లు దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

2025 – 27 సంవత్సరాలకు వరంగల్ రూరల్ జిల్లా లోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని %ూా%4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ నేటితో ముగిసింది వరంగల్ రూరల్ జిల్లాలోని మొత్తం (57) మద్యం షాపులకు గాను (1958) దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 60 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించడం జరిగింది .రేపు అనగా సోమవారం రోజున మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను వరంగల్ పట్టణంలోని ఉర్స్ గుట్ట సమీపంలోని నాని గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు శ్రీయుత జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద సమక్షంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందనీ. ఈ కార్యక్రమానికి వరంగల్ రూరల్ జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ సోమవారం రోజున ఉదయం 9.30 గంటలకల్లా నాని గార్డెన్స్ నందు వారికి కేటాయించిన సీట్లలో హాజరు కావాల్సిందిగా ఈ సందర్భంగా కోరుచున్నాము దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రిసిప్ట్ ఎంట్రీ పాస్ ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందనీ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ తెలిపారు.

# వెంకటగిరి క్రాస్ రోడ్డు నుంచి నరక యాత్రగా మారిన ముదిగొండ రహదారి ప్రజలకు నరకయాతన!

గుంతలతో నిండిన రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరం.

స్పందించని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు.

**ముదిగొండ, అక్టోబర్ 25**

**నీలగిరి వార్త : ప్రత్యేక కథనం.**

వెంకటగిరి క్రాస్ రోడ్డు హెచ్పీ పెట్రోల్ బంక్ నుండి ముదిగొండ మండల కేంద్రం వరకు వెళ్లే రహదారి ఇప్పుడు ప్రజల నరకయాత్రగా మారింది. రహదారంతా గుంతలతో నిండిపోవడంతో వాహన దారులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణిస్తున్నారు. ఈ దారిలో ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, రోజువారి శ్రామికులు, రాక పోకలు సాగిస్తున్నారు. కానీ వర్షాల కాలంలో ఈ మార్గం దారికాదు, బురదతి న్నెలు మాత్రమే. రెండు చక్రాల వాహనాలు సైతం జారి పడిపోతున్నాయి. రోడ్డుపై గుంతలు అంతగా పెరిగిపోయాయి, కారు, ఆటోలు, ట్రాక్టర్లు నెమ్మదిగా నడిపినా ప్రమాదం తప్పడం లేదు అని స్థానికులు చెబుతున్నారు "ముదిగొండ ఆఫీసులకు వెళ్లడం ఒక తపస్సు చేసినట్లు అవుతు ందని వాపోతున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ఎలాంటి చర్యలు తీసు కోవడం లేదు."ప్రజలు పలుమార్లు గ్రామ పంచాయతీ, రోడ్డు శాఖ, మండల అభివృద్ధి కార్యాలయానికి ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం. ఈ రోడ్డు మీదుగా తహశీల్దార్ కార్యాలయం, ఎం ఈఓ కార్యాలయం, వ్యవసాయ శాఖ, ఆరోగ్య శాఖ, విద్యా శాఖ వంటి ప్రభుత్వ ఆఫీసులు ఉండటంతో రోజూ అధికార వాహనాలూ ఈ దారిలోనే ప్రయాణి స్తున్నాయి. అయినా పరిస్థితి మారక పోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. ప్రజల డిమాండ్%–% "ముందుగా గుంత లు పూడ్చండి, తర్వాత పెద్ద పనులు చూసుకోండి."వర్షాలు మరింత పెరిగితే ఈ దారి పూర్తిగా మూసుకుపోయే ప్రమా







దం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అధికారులు కనీసం తాత్కాలిక రిపేర్ పనులు చేపట్టకపోతే, ఆందోళన తప్పదని ప్రజలు హెచ్చరించారు. ప్రజల ఆవేదనను గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు-మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 25:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యా లయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ



ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియ జేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యు లర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు. పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థి తులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామ కృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో ఘనంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవ వేడుకలు

కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ లోని కొత్తవాడ ప్రగతి హైస్కూల్ లో ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు చందర్ బాబు అధ్యక్షతన వరంగల్ లోని ప్రగతి హైస్కూల్ లో ఘనంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఢిల్లీ సియుకెఎఐ వైస్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన వక్తలు ప్రొఫెసర్, బోర్డు ఆఫ్ స్టడీస్ చరిత్ర మరియు పర్యాటక నిర్వహణ విభాగం చైర్మన్ కె. విజయ్ బాబు మాట్లాడుతూ విద్యే భవిష్యత్తును మలిచే శక్తి అని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, ప్రపంచ శాంతి అభివృద్ధికి ఐక్యరాజ్యసమితి విలువలు ఎంత ముఖ్యమో వివరించారు. గౌరవ అతిథి రాష్ట్ర కన్వీనర్, యునైటెడ్ నేషన్స్ రిసోర్సెస్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్ ధర్మపురి రాజగోవింద్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులు ప్రపంచ దృష్టితో ఆలోచించి స్థానిక స్థాయిలో బాధ్యతతో వ్యవహరిస్తే అది నిజమైన మార్పుగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నందాల చందర్ బాబు మాట్లాడుతూ విద్య మనిషి వ్యక్తిత్వాన్నే కాకుండా దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దే శక్తి అని అదేవిధంగా విద్యార్థులు శాంతి, మానవ సేవ, సహకారం వంటి విలువలను ఆచరిం చాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎడ్యుకేషన్ షేప్స్ ద ఫ్యూచర్, వరల్డ్ పీస్




ప్రసంగాలు, సభ్యులపై చిత్ర లేఖనం ప్రదర్శనలు ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ వేడుకలు విద్య, శాంతి, మానవతా విలువలకు అంకిత భావంతో స్ఫూర్తి దాయకంగా నిలిచిందని వక్తులు పేర్కొన్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నందాల కవిత, రాణి, శ్రీనివాస్, పృధ్వీ, డి. రాజు, శైలజా, జ్యోతి, సంధ్య రాణి, స్వప్న, స్వాతి లతో పాటు విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ లు ఏర్పాటు చేయండి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

మినీ సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో చెత్త తరలింపు పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ లకు గురికాకుండా ఫెన్సింగ్ కంచెలు ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. శనివారం నగర పరిధి లోని గొర్రెకుంట కీర్తినగర్ కోటిలింగాల ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ తో పాటు టౌన్ ప్లానింగ్ కు చెందిన అంశాలను పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ సానిటేషన్ ఇన్స్పెక్షన్ల తో పాటు ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన ఓపెన్ స్పేస్ ల గుర్తింపు కీర్తినగర్ ప్రాంతం లో మినీ సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ నవీకరించిన క్యాంపాక్టర్ కు స్వచ్ఛ ఆటో నుండి నేరుగా చెత్త ను డంప్ చేసుకొని వెళ్ళడం)ను పరిశీలించి మాట్లాడుతూ చెత్త నేరు గా సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించకుండా ఇంధనాన్ని సమయాన్ని ఆదా చేయడానికి మినీ సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన ఓపెన్ స్పేస్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తూ ప్రభుత్వానికి చెందిన ఓపెన్ స్పేస్ లను గుర్తించాలని అవి ఆక్రమణలకు గురికాకుండా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఓపెన్ స్పేస్ లో బయో కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేయాలని ముఖ్య



ఆరోగ్యాధికారికి సూచించారు. గొర్రెకుంట ప్రాంతం లో పర్యటించిన క్రమంలో ఆక్రమణలను గమనించిన కమిషనర్ వాటిని తొలగించాలని ఇదే ప్రాంతం లో మరో చోట రోడ్డు ను ఆక్రమించడాన్ని పరిశీలించి ఆ ప్రాంతం లో డ్రైనేజీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కీర్తినగర్ లో 4 ఓపెన్ స్పెసెస్ లలో ఇప్పటికే 2 ప్రాంతాల్లో ఫెన్సింగ్ చేసినందున మిగతా ప్రాంతాలకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి డి ఈ సతీష్ టిపిఎస్ శ్రీకాంత్ టి పి బి ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పాఠశాల నుండి పీఠం దాకా విద్యార్థి నుండి డిప్యూటీ కలెక్టర్ దాకా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం రోజున లర్నెస్ లాండ్ హై స్కూల్ పూర్వ విద్యార్థి ప్రస్తుతం మహబూబాబాద్ డిప్యూటీ కలెక్టర్ గా సేవలందిస్తున్న ఐతు నితీష్ శనివారం పూర్వం లర్నెస్ ల్యాండ్ స్కూల్లో విద్యనభ్యసించి న పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంలో లెర్నెస్ ల్యాండ్ విద్యాసంస్థల అధినేత తాళ్ల మల్లేశం , ఝాన్సీ , వంశి , వరుణ్ , ప్రిన్సిపల్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరూ కలిసి ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత నితీష్ తన బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటూ ఇక్కడ గురువుల ప్రోత్సాహం,మార్గదర్శకత్వంగా విజయానికి పునాది. మీరు కూడా క్రమశిక్షణ పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకుంటారని ప్రేరణత్మకంగా మాట్లాడారు, అనంతరం చైర్మన్ మల్లేశం మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి డిప్యూటీ కలెక్టర్ స్థాయికి ఎదగడం మాకు గర్వకారణం, ఆయన సందర్శన విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ , ప్రిన్సిపల్ , పాఠశాల బృందం, విద్యార్థులంతా నితీష్ ని ఘనంగా సన్మానించారు.



# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష ఓ్క రించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి ఆర్ ఓ విజయలక్ష్మి తో కలసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు మండలంలోని తహసిల్దార్,ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం



జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికా రులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ యస్ పాయింట్ ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు వంటివి సరైన నాణ్యతతో, సరైన బరువుతో సర ఫరా అవుతున్నాయో లేదో ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని డి ఎస్ ఓ, పౌర సరఫరాల డిఎం , తహశీ ల్దారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా కార్తీక దీపోత్సవం

## ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి.

## ఎండోమెంటు అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం.

## రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం 22.10.2025 నుండి 19.11.2025 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధి,కారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ చే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు గత అనుభవాల



ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుంగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్?లో నిర్వహించాలన్నారు తక్కువ టైం ఉన్నందున అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు ఎక్కువ మంది హాజరు అయ్యేలాఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహిం చాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో కొన్ని సాంప్రదాయాలున్నాయని వాటి ప్రకారం మందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి టెంపుల్?లో లైటింగ్? పక్కాగా ఉండాలన్నారు ప్రవచనాలు చెప్పేటప్పుడు కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజనమండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్? కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత కంటే ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు స్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు దేవుడి ముందు కూర్చొని చదవడం. లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే. తమను సంప్రదించాలని మంత్రి సురేఖ సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తీ చేసిన చర్యలకు మంత్రి సురేఖ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిఓ సుమ, తహసిల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# ఊడుగుల ఓంప్రకాష్ పార్థివదేహానికి పూలమాల వేసి

## నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి ఊడుగుల రాంబాబు గౌడ్ కుమారుడు ఓంప్రకాశ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఓంప్రకాశ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు కడారి కుమారస్వామి, నర్సంపేట పట్టణ నాయకులు గిరగాని సాంబయ్య గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిలువేరు కొమ్మాలు, మారపాక రమేష్ ముదిరాజ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్, వక్కల రాజు లు పూలు వేసి నివాళులు అర్పించారు.



# ఎంజీఎంలో వరస ఘటనలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సీరియస్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌పై వేటు..?

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలకు మంత్రి ఆదేశం. హాస్పిటల్‌ను గాడిన పెట్టేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని హెల్త్ సెక్రటరీకి సూచించిన మంత్రి.ప్రతి వారం ఎంజీఎంపై సమీక్ష చేసి తనకు నివేదిక సమర్పించాలని డీఎంఈని ఆదేశించిన మంత్రి.ఎంజీఎంలో ఏండ్లుగా ఒకేచోట పాతుకు పోయిన ఉద్యోగుల వివరాలు సేకరించి, వారి పనితీరుపై నివేదిక సమర్పించాలని సూచన.

# మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండోమెంటు డైరెక్టర్? హరీష్?

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఎండోమెంటు డైరెక్టర్?? గా హరీష్?, ఐఏఎస్?, బాధ్యతలు స్వీకరించిన అడిషనల్? చార్జీ తర్వాత రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంత్రి సురేఖ, హరీష్?కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు హరీష్ కృతజ్ఞతలు చెప్పారు.



# అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో

## సభ్యత్వ నమోదు కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారంభీమారం స్థానిక ఎన్.ఆర్.ఐ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న అంతరాలపై అవగాహన పెంపొందించుకోవాలని, పాలక ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నప్పుడు విద్యార్థులు ఉద్యమానికి సిద్ధమై తమ హక్కులు సాధించుకోవాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్ పాల్గొన్నారు.





# ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పరిమళ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**

**చనిపోయిన కుటుంబానికి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని**

**యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత డిమాండ్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అంగన్వాడీ ప్రాజెక్టు, చందుర్తి మండలం, సనుగుల గ్రామానికి చెందిన గొట్టే పరిమళ అంగన్వాడీ టీచర్ ఆత్మహత్య చేసుకొని మరణించడం పట్ల ఏఐటీయూసీ మరియు ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పరిమళ గారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టీచర్ గారు ఆర్థిక మానసిక ఒత్తిడి తో మరణించారని ప్రధానంగా టీచర్లు ఆయాలు అతి తక్కువ వేతనాల వల్ల తీవ్ర ఆర్థిక ఒత్తిడికి కేంద్ర, రాష్ట్ర ఆప్ ల వల్ల పని ఒత్తిడి కి గురవుతున్నారని. 1975 అక్టోబర్ 2 అంగన్వాడీ ప్రారంభమైన నాటినుండి సుదీర్ఘంగా 50 సంవత్సరాలుగా సేవలందిస్తున్నా అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, గతంలో 26 రోజులు సమ్మె చేస్తే 18 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటి వరకు హామీని అమలు చేయలేదని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇప్పటి వరకు రిటైర్ ఐన వారికి ఇవ్వలేదని,



జీతంలో సగం వేతనం రిటైర్ ఐన వారికి ఇవ్వాలని, ఇన్సూరెన్స్, ప్రమాదబీమా సౌకర్యాలు ఇవ్వాలని అన్నారు చనిపోయిన కుటుంబానికి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత డిమాండ్ చేశారు మరియు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంది కొప్పుల పద్మ ట్రెజరీ శ్యామల సుధారాణి వేములవాడ ప్రాజెక్టు అధ్యక్షురాలు అంజలి జ్యోతి పద్మ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అధ్యక్షులు అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ పొన్నం పరుశురాం తండ్రి పొన్నం భూమయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి చంద్రయ్య గౌడ్ వంశీకృష్ణ గోపు పర్శరాములు నాగుల రాజు శ్రీనివాస్ కొమ్ము ఎల్లయ్య గోపాల్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి..

**వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ లో**

**ఘటన కుటుంబంలో తీరని విషాదం..**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు తన స్వంత వ్యవసాయ బావిలో పడి కీసరి అనిల్ అనే యువ రైతు మృతి చెందాడు. శుక్రవారం రాత్రి ఈ దుర్ఘటన జరగగా శనివారం ఉదయం గ్రామస్తులు అతడి మృతదేహాన్ని బావి నుండి వెలికి తీశారు. వివరాల్లోకి వెళ్తే ఫాజూల్ నగర్‌కు చెందిన కీసరి అనిల్ శుక్రవారం రాత్రి పొలం పనుల నిమిత్తం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఆయన బావిలో జారిపడినట్లు తెలుస్తోంది. రాత్రంతా బావిలో ఉండగా, శనివారం ఉదయం అనిల్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెతకగా బావిలో పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే గ్రామస్తులు కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు.యువ రైతు అనిల్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు అనిల్‌కు భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. భర్త మృతితో భార్య, పిల్లలు గుండెలు పగిలేలా రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలైన చిన్నారుల దీనగాథ స్థానికులను కలచివేసింది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబానికి అనిల్ మరణం తీరని లోటు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

# ఎంపి నిధులతో వేసిన బోరుబావి ప్రారంభోత్సవం..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

శంకరపట్నం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఎంపీ నిధుల నుండి వేసిన బోరుబావిని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి హాస్పటల్ కు వస్తున్న రోగుల అవసరం నిమిత్తం కోరగానే బోర్ వేయించిన బండి సంజయ్ కుమార్ కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు జంగ జైపాల్, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కనకం సాగర్, పడాల వెంకటలక్ష్మి, బొజ్జ సాయి ప్రకాష్, గూళ్ల రాజు, తోట అనిల్, పంజాల అనిల్, గొల్లిపెల్లి వెంకటేశం, నర్సయ్య, తాడవేణి రవి, సంపత్ లతో పాటు సుపర్వేజర్ అనిల్, ఏ.ఎన్.ఎం. శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గుండె సర్జరీ లు....

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ**

హీలింగ్ లిటిల్ హార్ట్స్ లండన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 25 వరకు చిన్నపిల్లలకు ఉచితంగా గుండె సర్జరీస్ చేయడం జరిగింది . మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆలోచనలతో చిన్నపిల్లలకు ఉచిత శాస్త్ర చికిత్సలు చేయాలని తలంపుతో ప్రతిమ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ హరిణి, ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు వారి సహాయ సహకారాలతో చేయడం జరిగిందని తెలిపారు.ముగింపు సందర్భంగా ఈరోజు పత్రిక సమావేశంలో 13 వరకు చిన్న పిల్లలకు శాస్త్ర చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. గత కొంతకాలంగా ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 119 మంది చిన్నపిల్లలకు ఉచిత శాస్త్ర చికిత్సలు చేసినట్టు తెలిపారు లండన్ నుంచి వచ్చిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణ నాన్నపునేని బృందం. చిన్నపిల్లలకు గుండె శాస్త్ర చికిత్సలు చేసినట్టు తెలిపారు. లండన్ నుంచి వచ్చిన వైద్య బృందం డాక్టర్ రామ్నాథ్ అన్నపునేని డాక్టర్ రాబ్ జాన్సన్ డాక్టర్ మేరీ అరోన్ డాక్టర్ సయ్యద్ అనావుల్లా డాక్టర్ శ్రీదీప్ డాక్టర్ నందన్ వేణుగోపాల్ డాక్టర్ చలపన్ డాక్టర్ సాల్మన్ సంద్రా డాక్టర్ జాన్ గ్లోరీ డాక్టర్ మామ్స్ ఫీల్డ డాక్టర్ హెూలీ రాబర్ట్ వైద్య బృందం పాల్గొనగా స్థానిక ప్రతిమ వైద్య బృందం విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, రాజా సుమన్ దత్, అమిత్ కుమార్, నిఖిల్ పాల్గొని ప్రసంగించారు. కాదా చిన్న పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ప్రతిమ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి ఎల్ జాన్ ఇజ్రాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు.



# టిజి ఎస్డబ్ల్యూఆర్ఎస్ బోయినపల్లిలో ఈనాడు ఈటివీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటల పోటీలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బోయినపల్లి టిజి ఎస్డబ్ల్యూఆర్ఎస్ లో ఈనాడు ఈటివీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటల పోటీలు నిర్వంచారు ఇష్టమైన పండుగపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా కె. కార్తీక్ ప్రథము శ్రీవాత్సవ్ ద్వితీయ ఎమ్ శ్రీస్నేహిత్ తృతీయ స్థానాల్లో నిలువగా వీరిని ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి బాహుమతులను మరియు ప్రశంసా పత్రాలను అందచేశారు. అలాగే విద్యార్థులకు సీనియర్ వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథం జునియర్ వైస్ ప్రిన్సిపల్ లావణ్య ఆర్ట్ టీచర్ మరియు ఉపాద్యాయులందరు తదితరులు అభినందించారు.



# ఆనారోగ్యంతో మనస్తాపం అంగన్వాడీ టీచర్ పరిమళ ఆత్మహత్య..

**చందుర్తి ఎస్ఐ జే.రమేష్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కడుపునొప్పి సమస్యతో గత కొంతకాలంగా బాధపడుతున్న అంగన్వాడీ టీచర్ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర ఘటన చందుర్తి మండలంలోని దేవుని తండా గ్రామంలో చోటు చేసుకుంది సనుగుల గ్రామంకు చెందిన గొట్టే పరిమళ (36) దేవుని తండాలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఆమె భర్త ఆర్టీసీ హయర్ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు పరిమళ గత ఎనిమిది నెలలుగా గర్భసంచిలో గడ్డల సమస్యతో బాధపడుతున్నారు ఈ సమస్యకు పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా ఎన్ని మందులు వాడినా కడుపునొప్పి తగ్గకపోవడంతో ఆమె తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి, తన బెడ్ రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు మృతురాలి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు అనారోగ్యంతోనే పరిమళ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతురాలి ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీరని దుఃఖం అలుముకుంది. అంగన్వాడీ టీచర్‌గా గ్రామ ప్రజలకు సుపరిచితురాలైన పరిమళ మృతి పట్ల స్థానికులు, సహచర ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయిన రామ గౌడ్

**తక్షణమే హామీ ఇచ్చిన శాసనసభ్యులు మదన్మోహన్.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:ది**

ఎల్లారెడ్డి మండల్ అన్న సాగర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ గౌడ్ స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద నాయకులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రాకపోతే తానే స్వయంగా జోక్యం చేసుకుని ఎనిమిది కోట్ల బిల్లులను రిలీజ్ చేయించానని, ప్రతి నాయకుడి అకౌంట్‌లో డబ్బులు వేయించానని తెలిపారు. దీంతో రామ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.



# నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ గెలిపించండి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని నందనానగర్ బంజారా కాలనీల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు గడప గడప ప్రచారం నిర్వహించారు జూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు

# మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర,జిల్లా పట్టణ మహిళా కమిటీల నియామకం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు నిత్యన్న దాన సత్రంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర జిల్లా పట్టణ మహిళా కమిటీలను నియమించారు ఈ కమిటీలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా ద్వారక శ్రీదేవి సెక్రెటరీ ముప్పిడి సునంద, జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు రామతీర్థపు మాధవి, జిల్లా అడ్వైజర్ కమిటీ చైర్మన్ నామాల ఉమా జిల్లా అధ్యక్షురాలు కల్లూరి చందన జిల్లా ఉపాధ్యక్షురాలు కొండ పావని తోపాటు పట్టణ గౌరవాధ్యక్షులు సగ్గు పద్మ, అధ్యక్షురాలు రామతీర్థపు రామ ఉపాధ్యక్షులు గోలి రమ, తో పాటు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధికార ప్రతినిధిగా ముప్పిడి శ్రీనివాస్ పట్టణ, జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేసి సర్వత్తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, 33 శాతం మహిళా రిజర్వేషన్ కు సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు మహిళలు ముందుండాలని కోరారు. త్వరలో మున్నూరు కాపు పటేల్ సంగం గర్జన సభ నిర్వహిస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్, జిల్లా యూత్ అధ్యక్షులు మారం కుమార్ గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్య తోపాటు మహిళలు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వేములవాడ రాజన్న ఈఓ

**నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవాదాయ శాఖ కమిషనర్ గా ఎస్ హరీష్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈఓ రమాదేవి శనివారం రోజున హైదరాబాద్ బొగ్గుల కుంటలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవాదాయ శాఖ కమిషనర్ గా ఎస్ హరీష్ కు ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రము మరియు లడ్డు ప్రసాదం అందజేశారు వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందజేశారు ఇచట ఆలయ అధికారులు పూజారులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

నగర మేయర్ గుండు సుధారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.50 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నేడోక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భం గా వరంగల్ మహా నగరాభివృద్ధి కి ఇట్టి నిధులు రావడానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క తో పాటు జిల్లాకు చెందిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు ,రేవూరి ప్రకాష్ రెడ్డి ,కడియం శ్రీహరి ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.



## తెల్లవారుజామున పోలీస్ తనిఖీలు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి లోని యాపల్, అంగడి బజార్ ప్రాంతాల్లో స్థానిక సిఐ శశిధర్ రెడ్డి అధ్వర్యంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం బస్తీలలో ప్రతి గృహం తనికి చేసి సరైన పత్రాలు లేని ముప్పై ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. బెల్ట్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 20 వేల రూపాయల విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నాయనే అనుమానం ఉన్న ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, దేవపూర్ ఎస్సై గంగారం, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ మరియు మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కామారెడ్డి పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహణ

- పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి
- స్వయంగా సైకిల్ ర్యాలీ నందు పాల్గొని, ర్యాలీ పూర్తి చేసి, సిబ్బందికి ఆదర్శప్రాయంగా నిలిచిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శనివారం ఉదయం 8.45 గంటలకు కామారెడ్డి స్వాగత తోరణం నుండి (పొందుర్తి) ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సైకిల్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను, కఠినతరమైన విధులను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ పొందుర్తి–కామారెడ్డి ఎంట్రన్స్ నుంచి ప్రారంభమై జి.ఆర్. కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, నిజాంసాగర్ చౌరస్తా, మున్సిపల్ కార్యాలయం ముందు, బస్టాండ్ ముందు, సరస్వతి శిశు మందిర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ముందు గుండా సాగి కళాభారతి వద్ద ముగిసింది.
పోలీసు అమరవీరులను త్యాగాలు స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకుంటూ, పబ్లిక్ పోలీస్ రిలేషన్ ను మరింత పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపుఎస్పీ కే. నరసింహ రెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, బాన్సువాడ డీఎస్పీ బి. విఠల్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది మరియు వివిధ కాలేజీల విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించారు.



## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన శాసనసభ్యులు మదన్మోహన్

నీలగిరి వార్త

నిబద్ధత కలిగిన నాయకుడు శాసనసభ్యులు మదన్మోహన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ గౌడ్, మాజీ సర్పంచ్ గురు ప్రతాప్ అన్నా సాగర్ అంగన్వాడి కేంద్రం 1 యందు శాసనసభ్యులు మదన్ మోహన్ రావు విచ్చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ హరిత అంగన్వాడి టీచర్ దుర్గా మరియు ఆయా లక్ష్మి పిల్లలతో ముచ్చటించడం పిల్లల ఆట పాటలను వినడం జరిగినది పిల్లల యొక్క పాటలని విని సంతోషం వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గురు ,ప్రతాప్ సీనియర్ నాయకులు రామ గౌడ్%ఎ% శాసనసభ్యులు మదన్మోహన్ నిబద్ధత కలిగిన నాయకుడని తెలియజేశారు.



## వరంగల్ జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన.

వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీధర్ , ఊరటి రాజు, ఎండి నజర్, తరాల రవితేజ, దానం పెల్లి చైతన్య, ఆమరాజు,ఉమా శేఖర్ ,సిద్ధోశ్ నితీష్, వికే రవీందర్, పెసరి రాజేంద్రప్రసాద్, మెరుగు రాము, ఆగారపు స్వామి. మునుగోటి అనిల్ కుమార్. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ , సోలా విజయ్ తదితరులు పాల్గొన్నారు..



## గోదావరి హారతి కార్యక్రమం రద్దు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు :- గోష్పాద క్షేత్రంలో ఈనెల 27వ తేదీన జరగనున్న గోదావరి హారతి కార్యక్రమం రద్దయిందని దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎన్ వి శివరామకృష్ణ తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గోదావరి హారతి కార్యక్రమం మంతా తుఫాన్ కారణంగా రద్దయిందని మరల ఎప్పుడు జరగనున్న విషయం వచ్చే నెల మూడో తారీఖున సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయిస్తామని దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు ఎన్.వి శివరామకృష్ణ, కలగర శ్రీనివాసు తెలిపారు.




## అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇవ్వద్దు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం పోచవరం గ్రామం లో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని పంచాయతీ పరిధిలో ఉన్న రీ సర్వే నెంబర్ 264 కొండ గ్రామ ఖండం భూమి ఎవరికీ కేటాయించకూడదని అక్రమ కట్టడాలకు అనుమతి ఇవ్వకూడదని పోచవరం గ్రామ ప్రజలు శనివారం తాళ్లపూడి ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య కు వినతిపత్రం అందజేశారు.
హిందూ సంఘం నాయకులు మాట్లాడుత పోచవరం గ్రామఖండం భూమి భూములను గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకుని గ్రామ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని అన్నారు . ఎటువంటి అక్రమ కట్టడాలకు అనుమతి ఇవ్వొద్దని అని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కి కొవ్వ ఆర్డీవో కి పోచవరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి పోచవరం హిందూ సంఘ నాయకులు పాల్గొన్నారు.




## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి బరిలో కాంపెల్లి సమ్మయ్య.

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :



మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలో బరిలో మందమర్రికి చెందిన సింగరేణి సీనియర్ కార్మిక నేత కాంపెల్లి సమ్మయ్యకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఐ.ఎన్.టి.యు.సి నాయకులు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి కార్మిక నేతగా సుదీర్ఘ అనుభవం ఉండటం తదితర కారణాల వల్ల అధిష్టానం పరిశీలనలో సమ్మయ్య పేరు ముందంజలో ఉన్నదని తెలిపారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు ఆ పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టినదని ఈ నెల 17 వరకు ఆశావాదులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దరఖాస్తులను పీ.సీ.సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏ.ఐ.సి.సి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు పరిశీలిస్తున్నారని అన్నారు. డీసీసీ అధ్యక్ష పదవి అర్హతలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పలు నిబంధనలు విధించిందని తెలిపారు. ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర ఉపాధ్యక్షునిగా బెల్లంపల్లి రీజియన్ లో సమ్మయ్యకు విస్తృత పరిచయాలు ఉన్నాయి అని ఇది కూడా ఆయనకు కలిసి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. జిల్లాలో నలుమూలలున్న కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొనిపోయే నాయకుడు సమ్మయ్య అని కాంపెల్లి సమ్మయ్యకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రావాలని ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏకల సత్యనారాయణ, ఆరకొండ ఆంజనేయులు, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూనె సాంబయ్య, కే.కే.ఓ.సి ఫిట్ సెక్రెటరీ డి.మల్లికార్జున్, కే.కే ఓ.సి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, జే నరసింహారెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు..

## వైన్ షాప్ తనిఖీ చేసిన కూటమి నాయకులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు :-అక్రమ మద్యపాన నివారణ కొరకు ప్రజా భద్రతకు కొవ్వూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న బ్రాందీ షాపులో శనివారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. మద్యం దుకాణాని సందర్శించి వినియోగదారులు మద్యం కొనుగోలు చేసే ముందు ఏపీ ఎక్సేంజ్ సురక్ష యాప్ ఉపయోగించి మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయమని వినియోగదారులను ప్రోత్సహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో కల్తీ మద్యం వలన ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని కూటమి ప్రభుత్వం వచ్చాక కల్తీ మద్యాన్ని నివారిచ్చిందని ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ వినియోగించి మద్యం కల్తీయా ఒరిజినలా అని తెలుసుకోవచ్చని ఈ యాప్ లో ఎక్కడ తయారయింది ఎమ్మార్పీ ధర ఎంత పలు విషయాలు యాప్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సేంజ్ ఎస్సై కె. రవిశంకర్ పట్టణ టిడిపి అధ్యక్షులు దాయన రామకృష్ణ , అర్జెల్లి రామకృష్ణ పెనుమాక జయరాజు బర్ల శ్రీనివాస్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైక్లోన్ వర్షాలు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు:-ఈనెల 27,28,29., తేదీలో భారీ వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత అన్నారు. ఆర్టీవో రాణి సుస్మిత శనివారం విలేకరులతో మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడతాయని మంతా తుఫాన్ 27 28 29 తేదీలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఎవరూ బయటికి వెళ్లకూడదని ఇంట్లోనే ఉండాలని అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి రావద్దని రైతులు అప్రమత్తంగా ఉండాలని పిడుగులు పెను గాలులు వీచే అవకాశం ఎక్కువగా ఉందని గోదావరి పరివాహక ప్రజలు ఎవరు గోదావరి స్నానలు చేపలు వేటకు వెళ్లవద్దని మండల గ్రామాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని అధికారులు అందుబాటులో ఉంటారని అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని ఆర్టీవో రాణి సుస్మిత తెలిపారు . కొవ్వూరు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 7995367797



## కొవ్వూరు పురపాలక సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి



కొవ్వూరు పట్టణం కొవ్వూరు పురపాలక సంఘం సాధారణ సమావేశం ఈనెల 27 సోమవారం నిర్వహిస్తున్నట్టు చైర్ పర్సన్ భావన రత్నకుమారి తెలిపారు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని కౌన్సిలర్ సభ్యులు అన్ని విభాగాల అధికారులు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

# నాగుల చవితి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కొవ్వూరు మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున పాము పుట్టలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధి చతుర్థిని నాగుల చవితిగా జరుపుకుంటారు నాగదేవతలు పూజించి పుట్టలో పాలు పోయడం వల్ల సంతాన ప్రాప్తి రాహుకేతువ దోషాలు తొలగుతాయని ప్రజల నమ్మకం నాగుల చవితి పురస్కరించుకొని వేకువ జాము నుండి భక్తులు పుట్టల వద్ద బారులు తీరారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సొవ్వ పంచాయితీలో కోటి సంతకాలు సేకరణ.

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ( ప్రతినిధి)**

మండలంలోని సొవ్వ పంచాయితీ కొరొంజిగుడ గ్రామంలో అరకులోయ శాసన సభ్యులు రేగం. మత్స్యలింగం ఆదేశాల మేరకు స్థానిక సొవ్వ సర్పంచ్ పండొయి సొయిత ఆధ్వర్యంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వైఎస్ఆర్సీపీ నేతలు మాట్లాడుతూ..పిపిపి విధానంతో ప్రైవేటి వ్యక్తులు చేతుల్లో పెట్టే ఆలోచనలో తెలుగుదేశంఓసంతకాలు సేకరణలో భాగంగా వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ %శీ%కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ డుంబ్రిగుడ మండల ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్ %ంవ%, వైఎస్ఆర్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, పేద ప్రజలకు రాష్ట్రంలో విద్య వైద్యం మరింత దూరం చేసేలా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వ్యవహారించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, నాయుడు, పదవి పంచాయితి అనుబంధ విభాగాల అధ్యక్షుడు గెమ్మెలి లొకినాథ్ ప్రసాద్ గారు, పొట్టంగి త్రినాథ్, గొల్లోరి సుక్ర, కినుబుడ్డి రఘునాథ్, పి.సొమేష్, పి.అర్జున్, ఎస్.క్రిష్ణ, అప్పారావు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడం పై అవగాహన కార్యక్రమం...

**మానసిక వైద్య నిపుణులు నారాయణ లావణ్యం**

**మార్కాపురం అక్టోబర్ 25 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామం నందు గల కేజీబీవీ పాఠశాల నందు సర్వ శిక్ష అభియాన్ వారి మానసిక నిపుణులు లావణ్య ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన అనేక విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలతో ఎలా మెలగాలి,ఎవరైనా అపరిచితులు వల్ల కలిగే అనర్థాలను వివరించారు.. అటువంటి వ్యక్తులపై ఎలా మెలగాలి,ఎవరు మంచి వారు, చెడ్డ వారు అని గమనించుకోవాలని తెలిపారు..భవిష్యత్తు కార్యాచరణ మొదలగు వాటి గురించి వివరించడం జరిగింది. అలాగే డెట్టోల్ స్వచ్ఛ సంఘటన్ లక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఎటువంటి మెలకువలు పాటించాలి, బ్యాడ్ హబ్బిట్స్,గుడ్ హాబ్బిట్స్ గురించి వివరించడం జరిగింది.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలలో ఆలోచనా ధోరణి పెరుగుతుంది అని తెలిపారు..ఇక్కడ చేపట్టడం చాలా మంచి పరిణామమని కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి హర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## గిరిజన బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ శనివారంకొవ్వూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహని ఆకస్మికంగా సందర్శించారు హాస్టల్ లో వసతి సదుపాయాలు సక్రమంగా వున్నాయా అని బాలికలను అడిగారు..ఆహార పదార్థాలు మంచి నీటీ సౌకార్యాలు పరిశిలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విదార్థులు కష్టపడీ చదువు కొని ఉన్నత శిఖరాలనుఅదిహొరించ లని అన్నారు. హాస్టల్ చుట్టు పక్క పరిసరాలను పరిశీలించి శుభ్రం గా వుంచ కోవడం వాళ్ళ ఆనారోగ్య సమస్యలు దరిచేరవని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జడ్జి సూచించారు.



# లబ్బూరు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశం

**అల్లూరి సీతారామరాజు జిల్లా**

**ముంచింగిపుట్ నీలగిరి వార్త ప్రతినిధి :**

ముంచంగిపుట్టు మండలంలో గల జోల పుట్టు పంచాయితీ, లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల సమావేశంలో నీటి సమస్యపై పేరెంట్స్, పాఠశాల యాజమాన్యం, అధికారుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చ కొనసాగాయి. విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు నీటి సమస్యను పరిష్కరించకపోతే పిల్లలను పాఠశాల నుండి తమ తమ గృహాలకు తీసుకెళ్తామని, ఉన్నతాధికారులు నీటి సమస్య పరిష్కరించే వరకు పాఠశాలకు పంపించేది లేదని తేల్చి చెప్పారు. పాఠశాల తరలించి రెండు నెలలు దాటినప్పటికీ పాఠశాల నీటి సమస్యతోపాటు ఇతర సమస్యలు కూడా పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఎస్ఎంసి సమావేశంలో మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతోనే నీటి సమస్య పరిష్కారం కాలేదని, త్వరలోనే నీటి సమస్య పరిష్కరించకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదన్నారు. ఉన్నత అధికారులు పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పనలో చొరవ చూపలన్నారు. వైసిపి అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ జగబంధు మాట్లాడుతూ.. జిల్లా చైర్ పర్సన్ నిధులనుండి రెండు బోర్లు ఏర్పాటు చేస్తున్నామని, 10 లక్షలు కేటాయించడానికి జెడ్పి చైర్ పర్సన్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని ఆయన అన్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. పాఠశాల తర లింపు నుండి నేటి వరకు నీటి సమస్య పరిష్కారానికి పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ, సమస్యలపై వివిధ పత్రికలలో ప్రచురితమైనప్పటికీ అధికారులు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని, లేని పక్షాన విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదన్నారు. తదనంతరం గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను మాట్లాడుతూ.. అధికారుల పర్యవేక్షణతోనే సరి పెట్టడం సరికాదని, సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షాన విద్యార్థిని విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. తదనంతరం గురుకులం ఓఎస్ డి మూర్తి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులను తీసుకు వెళ్ళవద్దని, నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యేంతవరకు రోజుకు ఐదు నుంచి ఆరు ట్యాంకర్ ల నీటిని పిల్లలకు సమృద్ధిగా అందిస్తామని హామీ ఇచ్చారు. తమ



నివేదికను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతమన్నారు. ఏకలవ్య నీటి సమస్య పరిష్కారానికి 40 లక్షల రూపాయలు కేటాయింపుకు ప్రతిపాదన ఉన్నతాధికారుల దృష్టికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. నీటి సమస్య ఉత్పనం అవ్వకుండా బాధ్యత వహించాలని ప్రిన్సిపల్ సుమన్ ఆదేశించారు. ఏకలవ్యలో నీటిని అందించుటకు పాఠశాలలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భాగస్వాములుగా ఉన్నారు. నీటి సమస్య ఇలానే కొనసాగితే తమ దృష్టికి తీసుకురావాలని, నీరు అందించే విషయంలో రాజీపడేది లేదని ఆయన పునరుద్ఘటించారు. శనివారం జరిగిన ఈ పేరెంట్స్ మీటింగ్ లో ప్రతి విషయాన్ని నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, ప్రాజెక్ట్ అధికారికి సమర్పిస్తామని ఓఎస్డీ మూర్తి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సంబంధిత ఉన్నత అధికారులతో త్వరలోనే పాఠశాలను పర్యవేక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. గురుకులం ఓ ఎస్ డి మూర్తి ఇచ్చిన హామీతో పిల్లల తల్లిదండ్రులు తీసుకున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేశారు. సమావేశానికి ముందర నీటి సమస్య పరిష్కరించాలని పిల్లల తల్లిదండ్రులు అధికారుల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కిముడు రామదాసు, సర్పంచులు దొర నీలకంఠం, గంగాధర్, మాజీ సర్పంచులు రామస్వామి, పరశురాం, సిపిఎం నాయకులు మఠం నరసింగరావు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 24 గంటల్లో మిస్సింగ్ కేసు చేదించిన పోలీసులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన బాలిక మిస్సింగ్ కేసును పోలీసులు వేగంగా స్పందించి సేదించారు. ఎస్సై టి రామకృష్ణ మాట్లాడుతూ అన్నదేవరపేట గ్రామానికి చెందిన జిడ్ల సుబ్రహ్మణ్యం %ూ/శీ% చిన పోశయ్య అనువారు కుమార్తె చదువు మానివేసి ఇంటి దగ్గరే ఉంటూ పనులు చేసుకుంటుండగా తల్లిదండ్రులు ఖాళీగా ఉంటున్నావని మందలించడంతో ఆమె ఇంటి నుండి పారిపోగా తాళ్లపూడి పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వగా తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన 24 గంటల లోపు అమ్మాయి ఆచూకీ కనుగొని వారి బంధువులు ఇంటి వద్ద నుండి తీసుకుని రావటం మరియు వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమం ఎస్సై టి రామకృష్ణ పిఎస్ ఆదిత్య శ్రీనివాస్ స్పెషల్ బ్రాంచ్ రాజు యాదవ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆకస్మకంగా ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పాడేరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి.

**షేక్ సహబాజ్ అహ్మద్**

**ముంచింగిపుట్ నీలగిరి వార్త ప్రతినిధి :**

ఈ రోజు పాడేరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఆకస్మికం గా ముంచిగిపుట్టు పోలీస్ స్టేషన్ విజిట్ చేసి, అనంతరం లబ్బూరు ఏకలవ్య స్కూల్ లో స్టూడెంట్స్ యొక్క పేరెంట్స్ తో సమావేశమయ్యారు, తల్లి తండ్రుల వారి పిల్లలు పై నిరంతరం నిఘా ఉంచాలని కొంత మంది విద్యార్థులు చెడు మార్గాలు వైపు దారి మళ్లి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని వారి పై టీచర్స్ మరియు తల్లి తండ్రులు నిఘా ఉంచి తగిన కౌన్సిలింగ్ ఇవ్వాలని అదే విధం గా ఇక్కడ యువత గంజా రవాణా లో ఎక్కువ గా అరెస్ట్ అయి వారి యొక్క భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు అని హెచ్చరించారు, గంజా మరియు సారాయి వంటి చెడు అలవాట్లు కి దూరం గా ఉండాలని సూచనలు చేశారు. ఎవరైనా సరే చట్ట పరిధి దాటి ప్రవర్తిస్తే వారిపై చర్యలు తప్పవని వారి పై పోలీస్ నిఘా ఎప్పడు ఉంటుంది అని తెలియజేశారు. టీచర్ మరియు తల్లి తండ్రులు సమన్వయం తో పని చేసి మంచి ఫలితాలు రాబట్టాలని చెప్పారు



## మోదీ నాకు మంచి మిత్రుడు..

ప్రధాని నరేంద్ర మోదీ తనకు మంచి మిత్రుడని, ఆయన నాయకత్వం అద్భుతమని ప్రశంసలు కురిపించిన ప్రముఖ అమెరికన్ గాయని, నటి మేరీ మిల్బెన్... అదే సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపైనా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్‌ను నడిపించేందుకు రాహుల్ గాంధీ సరైన వ్యక్తి కాదని ఆమె స్పష్టం చేశారు. ఆయన ఎక్కువ సమయం విదేశాల్లో గడుపుతూ, సొంత దేశం గురించే ప్రతికూలంగా మాట్లాడతారని ఆరోపించారు.ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మేరీ మిల్బెన్ మాట్లాడుతూ, "భారత్‌కు నాయకత్వం వహించేందుకు రాహుల్ గాంధీ తగిన వ్యక్తి అని నేను అనుకోవడం లేదు. ఈ విషయం ఇప్పటికే నిరూపితమైంది. ప్రధాని మోదీ వరుసగా ఎన్నికల్లో గెలిచారు. భారత ప్రజలు మూడుసార్లు తమ ఓటు ద్వారా మోదీనే ఉత్తమ నాయకుడని తీర్పు ఇచ్చారు" అని అన్నారు.రాహుల్ గాంధీ వైఖరిని ఆమె తప్పుబట్టారు. "ఆయన అమెరికా వచ్చినప్పుడల్లా భారత్ గురించీ, ప్రధాని మోదీ గురించీ తక్కువ చేసి మాట్లాడతారు. ఒక దేశాన్ని, దాని ప్రజలను నిరంతరం విమర్శిస్తూ, వారి నుంచి ఓట్లు ఎలా ఆశిస్తారు? అలాంటి వ్యక్తి దేశాన్ని ఎలా నడిపిస్తారు?" అని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ మద్దతుదారులు తనను ట్రోల్ చేస్తున్నా, తన అభిప్రాయానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ప్రధాని మోదీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన తనకు మంచి స్నేహితుడని తెలిపారు. "ఐక్యరాజ్యసమితిలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీతో కలిసి పాల్గొనడం నా జీవితంలో మరచిపోలేని అనుభవం.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు వర్ధంతి సందర్భంగాబ్లడ్

**ఛాంపియన్ నిర్వహించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు**

**మార్కాపురం అక్టోబర్ 25 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వర్ధంతి సందర్భముగా బ్లడ్ క్యాంపెయిన్ నిర్వహించడము జరిగినది, ఈ కార్యక్రమము నకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, జోన్ చైర్ పర్సన్ –1,:చినమనగొండ శివకుమార్, జోన్ చైర్ పర్సన్–2,: కందూరి రవికుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్: రావూరి ఆంజనేయులు(పవన్), వీడియో గ్రాఫర్ : లింగం మనీష్, మరి కొంతమంది పుర ప్రముఖులు, మెడికల్ సిబ్బంది పాల్గొనడము జరిగినది, ఈ కార్యక్రమమునకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునకమిటీవారుధన్యవాదములుతెలియజేయడము జరిగినది.



## మా లొంగుబాటు ద్రోహం కాదు.. బస్వరాజ్ తీసుకున్న నిర్ణయమే

"మావోయిస్టు పార్టీ నుంచి ఎవరు బయటకు వచ్చినా ద్రోహులు అనడం పరిపాటి. అందుకే మొదట స్పందించవద్దని అనుకున్నాం. కానీ, పార్టీకి జరిగిన నష్టానికి మేమే కారణమని, కోవర్టులుగా పనిచేశామని ఆరోపించడంతో సమాధానం చెప్పాలని ఈ వీడియో చేస్తున్నాం" అని ఆశన్న తెలిపారు. అడవి మార్గాన్ని వీడే క్రమంలో సాయుధ పోరాట విరమణ, శాంతి చర్చలు అనే రెండు అంశాలపై చర్చ జరిగిందని, చివరికి సాయుధ పోరాట విరమణకే మొగ్గు చూపినట్లు వివరించారు. ఈ చర్చలన్నీ ఏప్రిల్–మే నెలల్లో బస్వరాజ్ నాయకత్వంలోనే జరిగాయని, ఇప్పుడు ఆయన చనిపోయారు కాబట్టి తిరిగి వచ్చి చెప్పలేరనే ధైర్యంతో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆశన్న విమర్శించారు.సాయుధ పోరాట విరమణ విషయంలో బస్వరాజ్ రాసిన చివరి లేఖను పార్టీలోని కొందరు కీలక నేతలు దాచిపెట్టారని ఆశన్న సంచలన ఆరోపణలు చేశారు. "మే 18న బస్వరాజ్ తన చివరి లేఖ పంపిన తర్వాతే ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆ తర్వాత నేను కొందరు కేంద్ర కమిటీ సభ్యులను కలిసి ఆ లేఖను చూపించాను. మనం ఎలాంటి తప్పు నిర్ణయం తీసుకోలేదని, పార్టీని కాపాడుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని బస్వరాజ్ ఆ లేఖలో స్పష్టంగా రాశారు. అయితే మే 13న ఆయన కేంద్ర కమిటీ సభ్యులందరికీ రాసిన లేఖను మాత్రం ఒకరిద్దరు చదివి, మిగతావారికి ఇవ్వకుండా దాచిపెట్టారు. ఆ లేఖ బయటకు వస్తే వాస్తవాలు తెలుస్తాయనే భయంతోనే ఇలా చేస్తున్నారు" అని ఆశన్న ఆరోపించారు.ఈ విషయంలో పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజాస్వామ్యవాదులు తమ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆశన్న మండిపడ్డారు. "హైదరాబాద్‌లో కూర్చుని ఆయుధాలే ముఖ్యమంటున్నారు. మా శవాలు వస్తే ఎర్రజెండాలు పట్టుకుని ఊరేగింపులు చేద్దామనుకుంటున్నారా? దారులన్నీ మూసుకు పోయినప్పుడు ఏ లక్ష్యం కోసం ప్రాణత్యాగం చేయాలి?" అని ఆయన ప్రశ్నించారు.